teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 122 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 27 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## లంచాలు, వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

**పోలీసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస హెచ్చరికలు**

హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): లంచాలు, వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడినట్టు రుజువైతే ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగిస్తామని తేల్చి చెప్పారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ తీరుమారని అధికారులపై నిఘా పెడతామని వివరించారు.





## తెల్లకాగితాలపై భూక్రయ, విక్రయాల దరఖాస్తులకు మోక్షం



**2014 జూన్ 2కు ముందు రైతులకు పాస్ బుక్ జారీకి నిర్ణయం**

- మోకామీద ఉన్న రైతులకు కాంగ్రెస్ సర్కార్ తీపికబురు
- సాదాబైనామా అప్లికేషన్లు పరిష్కరించాలని నిర్ణయం
- ముసాయిదా బిల్లులోని సెక్షన్ 6 ప్రకారం ఆర్డీవోతో విచారణ

తాతలు, తండ్రుల కాలంలో భూక్రయ, విక్రయాలకు సంబంధించి చాలా మంది రైతులు తెల్లకాగితాలపై ఒప్పందాలు చేసుకున్నారు. ఇలా కొనుగోలు చేసిన వారు మోకా మీద వ్యవసాయం చేస్తుండగా అమ్మినవారు ఇంకా పట్టదారులుగా కొనసాగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29 నుంచి నవంబర్ 10 వరకు సాదాబైనామాల క్రమబద్దీకరణ కోసం దరఖాస్తులు స్వీకరించింది.

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): 2014 జూన్ 2 కంటే ముందు తెల్లకాగితాలపై క్రయ, విక్రయాలు జరిపిన రైతుల దరఖాస్తులకు చట్టబద్ధత కల్పించి పాస్ బుక్ జారీ చేయాలని నిర్ణయించింది. కానీ, ఈ ప్రక్రియ దరఖాస్తులకే పరిమితమైంది. వీటిపై బీఆర్ఎస్ కేబినెట్

మిగతా 2 లో

## ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం మరో అవకాశం

**ఈ మేరకు విడుదలైన షెడ్యూల్**

**బూత్ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చర్యలు**




**ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం మరో అవకాశం ఇచ్చింది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కొత్త ఓటర్ల నమోదుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. ఓటరు జాబితా సవరణ ప్రకారం 18 ఏండ్లు నిండే యువతకు ఓటు హక్కు కల్పించడంతోపాటు మార్పులు, చేర్పులు చేపట్ట నున్నారు.**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ఈ నెల 20 నుంచే ఓటరు జాబితా సవరణ ప్రక్రియ మొదలై చురుగ్గా సాగుతున్నది. జనవరి 1, 2025 నాటికి 18 ఏండ్లు నిండే వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. త్వరలోనే పంచాయతీ, మండల, జిల్లాపరిషత్, పురపాలికలకు ఎన్నికలు జరుగనున్నాయి. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల నమోదుతోపాటు బోగస్ ఓట్ల తొలగింపు, చిరునామాలు మార్చుకోవచ్చు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18 వరకు ఓటరు జాబితా సవరణలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో) ఇంటింటికీ తిరిగి పేర్లను పరిశీలిస్తారు. అవసరమైతే పోలింగ్ స్టేషన్ల సర్దుబాటు, మార్పులన్నింటినీ అక్టోబర్ 28 కల్లా పూర్తి చేయనున్నారు. ముసాయిదా

మిగతా 2 లో



## ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

**ఒక్కో స్కూల్ కు 10 నుంచి 15 కోట్లు కానున్న ఖర్చు**

**గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం : సీఎం**

హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని ప్రతీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సంవత్సరంలోనే 100 నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మించబోతున్నామని చెప్పారు. ఒక్కో స్కూల్ కు 10 నుంచి 15 కోట్లు ఖర్చు పెట్టబోతున్నామని చెప్పారు. గురుకులాల పేరుతో గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు రేవంత్. 10 నుంచి15 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్శిటీల్లో వీసీలను నియమిస్తామన్నారు. సివిల్స్

మిగతా 2 లో




## నకిలీ బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

**నిధులు కొట్టేసి మోసాలకు పాల్పడ్డట్లు గుర్తించిన సీఐడీ**

**కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాకం బట్టబయలు**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) స్కామ్ హాట్ టాపిక్ గా మారింది. ఈ కుంభకోణంలో కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాకం బట్టబయలైంది. రోగులకు చికిత్స అందించకుండానే నకిలీ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ నిధులు కొట్టేసి మోసాలకు పాల్పడ్డట్లు తాజాగా సీఐడీ గుర్తించింది. ఈ మేరకు ప్రజల సొమ్మును

మిగతా 2 లో


## రాష్ట్రంలో ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

- వచ్చే నెల నుండే మొదటి దశ కేంద్రాల ఏర్పాటుకు సన్నద్ధం
- కేంద్రాలకు తల్లి లేదా టెల్‌మీ గా పేర్ల నామకరణం
- ఒక్కో కేంద్రంలో 73 మంది సిబ్బంది
- కేంద్రాల ఏర్పాటు అంచనా వ్యయం 1,116 కోట్లు




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా జాతీయ రహదారుల వెంట 74 ట్రామా కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడు దశల్లో వీటిని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్న సర్కారు. వచ్చే నెల నుంచే మొదటి దశ కేంద్రాల ఏర్పాటుకు సన్నద్ధమైంది. వీటికి

మిగతా 2 లో



## పండ్లతోటలను ప్రోత్సహించేందుకు సర్కారు సన్నాహాలు


- ఉపాధి హామీని అనుసంధానిస్తూ తోటల విస్తీర్ణం పెంచేందుకు కసరత్తు

హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): పండ్ల కొరత నేపథ్యంలో పండ్లతోటల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర సర్కారు సన్నాహాలు చేస్తున్నది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి వివిధ రకాల పండ్ల తోటల విస్తీర్ణం పెంచేందుకు కసరత్తు చేస్తున్నది. పండ్లసాగులో ఆసక్తి ఉన్న రైతులకు రాయితీలతో సహకారం

మిగతా 2 లో

## మరింత సులభంగా రుణాలను పొందడానికి తెరపైకి యూఎల్ఐ

- రుణాలను మరింత వేగవంతం చేయడం దీని ఉద్దేశం
- విప్లవాత్మక మార్పుకు శ్రీకారం: శక్తికాంత దాస్ వ్యాఖ్యలు



.. వివరాలు 2లో

## నీట్ యూజీ తొలి రౌండ్ కౌన్సెలింగ్ ఫలితాలు విడుదల

**రెండవ రౌండ్ కౌన్సెలింగ్ కోసం అభ్యర్థులకు పలు సూచనలు**



.. వివరాలు 2లో



## 15 రోజుల్లో యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తాం

**సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి వాఖ్యలు**

హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై కేంద్రీకృతమైనట్లే సివిల్స్‌లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే మీకు ఉండాలని తెలంగాణ నుంచి

మిగతా 2 లో



## ఐదు నెలలగా జైలులోనే ఎమ్మెల్సీ కవిత

- బెయిల్ పిటిషన్‌పై నేడు సుప్రీం కోర్టులో విచారణ
- బీఆర్ఎస్ నాయకుల్లో నెలకొన్న ఉత్కంఠ

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన

మిగతా 2 లో

## విష జ్వరాలతో అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

**డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగాయని ఆందోళన వ్యక్తం**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో

మిగతా 2 లో



## రుణమాఫీకాని రైతులకు సర్కార్ ప్రత్యేక చర్యలు

- అర్హులైన రైతుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరణకు ఆదేశాలు
- రుణమాఫీ యాప్ ను రూపొందించింది వ్యవసాయ శాఖ



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): రుణమాఫీకాని రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అర్హులై ఉండి ఇతర కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతుల ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకోనున్నారు. దీనికోసం ప్రత్యేకంగా రైతు భరోసా పంట రుణమాఫీ

మిగతా 2 లో

# ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం మరో అవకాశం

**మొదటి పేజీ తరువాయి**

ఓటరు జాబితాను అక్టోబర్ 29న ప్రచురిస్తారు. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 28వరకు అభ్యంతరాలపై దరఖాస్తులను స్వీకరిస్తారు. డిసెంబర్ 24లోగా దరఖాస్తులను పరిశీలిస్తారు. తుది ఓటరు జాబితాను 2025 జనవరి 6న విడుదల చేస్తారు. సవరణలో భాగంగా ఓటరు గుర్తింపు కార్డులో చిరునామా, తప్పుల సవరణకూ ఇందులో అవకాశం ఉంటుంది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. అదేవిధంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఓటరు సవరణను పర్యవేక్షించనున్నారు. గతంలో చేపట్టిన విధంగానే బూత్ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టనున్నారు.

# ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

**మొదటి పేజీ తరువాయి**

మెయిన్స్ కు అర్హత సాధించిన 135 మంది అభ్యర్థులకు సెక్రటేరియట్ లో రాజీవ్ గాంధీ సివిల్ అభయ హస్తం చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్థికి రూ. లక్ష చెక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివిల్స్ విద్యార్థులను అభినందించిన రేవంత్ రెడ్డి. తెలంగాణ యువత ఉన్నత స్థాయిలో రాణించాలని కోరారు. లక్ష పెద్ద విషయం కాకున్నా ప్రభుత్వం మీకోసం ఉందనే విశ్వాసం కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం మీది మీకు అండగా ఉంటుందన్నారు రేవంత్. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు రేవంత్. నిరుద్యోగులు,యువత ప్రతిపక్షాల ట్రాప్ లో పడొద్దని సూచించారు. గత పదేళ్లలో పరీక్షల కోసం నిరుద్యోగులు,దీక్షలు ధర్నాలు చేశారని తాము నియమాకాలు చేపడుతుంటే వాయిదా వేయాలంటున్నారన్నారు. ప్రతిపక్షాలు నిరుద్యోగులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందుతున్నాయన్నారు. పరీక్షలు పెట్టొద్దని ధర్నాలు చేయడం

సరికాదన్నారు రేవంత్. ఉద్యోగ అవకాశాల కోసమే తెలంగాణ ఉద్యమం చేశామన్నారు రేవంత్. రాష్ట్ర యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. యువతకు ఉపాధి అకాశాలు కల్పనే లక్షంగా తెలంగాణ ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. అందులో భాగమే రాజీవ్ సివిల్స్ అభయ హస్తమన్నారు. రాష్ట్రంలో యువతకు ప్రధానమైనది నిరుద్యోగ సమ్య అని అన్నారు.

# నకిలీ బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

**మొదటి పేజీ తరువాయి**

లూటీ చేసి ఆసుపత్రులపై కేసులు నమోదు చేసింది. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని మొత్తం 30 ప్రైవేటు ఆసుపత్రులపై ఆరు కేసులను సీఐడీ బుక్ చేసింది. గతేడాది ఏప్రిల్ కు ముందు ఆసుపత్రులు ఈ దందాను నిర్వహించినట్లు ఎఫ్ఐఆర్ లో సీఐడీ పేర్కొంది. నకిలీ బిల్లులతో ప్రైవేటు ఆసుపత్రులు ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులను దుర్వినియోగం చేస్తున్నాయనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది కలిసి నిధులు దోచేశారని సీఐడీ తన ఎఫ్ఐఆర్ లో పేర్కొంది. సచివాలయంలోని సీఎంఎఫ్ఆర్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ ఈ విచారణ చెపట్టగా పేదల డబ్బులతో ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న దందా బట్టబయలైంది.

**వారి పాత్రపై ఆరా:**

వైద్యం చేయకపోయినా వైద్యం అందించామని రోగులు పేరుతో మోసానికి పార్పడిన ఈ వ్యవహారంలో ఆసుపత్రుల యాజమాన్యాల పాత్ర ఉందా లేకుంటే వారికి తెలియకుండానే కింది స్థాయి సిబ్బంది ఈ మోసాలకు తెరలేపారా.. లేదా ఇటు ప్రభుత్వం అటు ఆసుపత్రులు కలిసి ఈ స్కామ్ కు పాల్పడ్డారా అనేది తెలియాల్సి ఉంది.

# నీట్ యూజీ తొలి రౌండ్ కౌన్సెలింగ్ ఫలితాలు విడుదల

న్యూ ఢిల్లీ, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): నీట్ యూజీ-2024 తొలి రౌండ్ కౌన్సెలింగ్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్ని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) విడుదల చేసింది. కాగా, నీట్ యూజీ కౌన్సెలింగ్ తొలి రౌండ్ ఆగస్ట్ 14 నుంచి రాష్ట్రాల వారీగా ప్రారంభమైంది. ఎంసీసీ సమాచారం మేరకు నీట్ యూజీ-2024 కౌన్సెలింగ్ నాలుగుసార్లు జరగనుంది. తాజాగా తొలిరౌండ్ కౌన్సెలింగ్ పూర్తయింది. అందులో ర్యాంక్, ప్రాధాన్యతలు, అందుబాటులో ఉన్న సీట్ల ఆధారంగా అభ్యర్థులకు ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను కేటాయించినట్లు ఎంసీసీ వెల్లడించింది. ఈ కౌన్సెలింగ్‌లో మొత్తం 26,109 మంది విద్యార్థులకు సీట్లను కేటాయించింది. మొత్తం టాప్ 17 ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎయిమ్స్ ఢిల్లీలో ఎంబీబీఎస్ సీట్లను సంపాదించారు. ఈ సందర్భంగా అర్హులైన విద్యార్థులు ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎంసీసీ వెల్లడించింది. ఎంసీసీ ప్రకారం, రెండవ రౌండ్ కౌన్సెలింగ్ కోసం అవసరమయ్యే వైకల్య ధ్రువీకరణ పత్రాలు (పీడబ్ల్యూడీ) అవసరమయ్యే అభ్యర్థులు సెప్టెంబర్ 9, 2024 సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత కేంద్రాల నుంచి పొందాలని తెలిపింది. ఇతర వివరాల కోసం ఎంసీసీ కాల్ సెంటర్‌కు కాల్ చేసి తెలుసుకోవాలని, జన్మాష్టమి కారణంగా, ఎంసీసీ కాల్ సెంటర్ (సోమవారం)ఆగస్టు 26, 2024న ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు పని చేస్తుందని ఎంసీసీ ప్రతినిధులు వెల్లడించారు. అభ్యర్థులు తమకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్ట్ చేయడానికి గడువు ఆగస్ట్ 29 వరకు ఇచ్చింది. ఆ తర్వాత మెడికల్ కాలేజీలు ఈ అభ్యర్థుల అడ్మిషన్ డేటాను వెరిఫై చేస్తాయి. ఇవి ఆగస్టు 30,31 మధ్య ఎంసీసీకి సమర్పిస్తాయి.

# 15 రోజుల్లో యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తాం

**మొదటి పేజీ తరువాయి**



సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సూచించారు. తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే కార్యక్రమం సచివాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సివిల్స్ ప్రిలిమ్స్ పూర్తి చేసిన వారంతా మెయిన్స్‌కు, ఆ తర్వాత ఇంటర్వ్యూకు అర్హత సాధించాలని, అంతిమంగా సివిల్స్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో ముందున్నా సివిల్స్ సాధనలో మనకంటే ఎంతో వెనుకబడిన బిహార్, రాజస్థాన్‌లతో పోల్చితే వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి రూ.లక్ష సాయం అందించామని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష అందిస్తామని వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారు, మెయిన్స్, ఇంటర్వ్యూ ఎంపిక వరకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనకు, మంత్రులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో సివిల్స్‌లో ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

**పదిహేను రోజుల్లో అన్ని యూనివర్సిటీలకు వీసీలు**

పది, పదిహేను రోజుల్లోనే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. మన విద్య సర్టిఫికెట్లకే పరిమితమవుతోందని, వేలాది మంది ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసినా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలకు వారిలో ఉండడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న వారు లభించక సంస్థలు కూడా ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించి దానికి పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహీంద్రా, శ్రీనివాసరాజులను ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా నియమించామని తెలిపారు. మార్కెట్ అవసరాలకు తగినట్లుగా నిపుణులను తయారు చేసేందుకు వీలుగా ఆ యూనివర్సిటీలో సిలబస్, శిక్షణ, నిర్వహణకు నిధుల సమీకరణ అంతా ఛైర్మన్, వైస్ ఛైర్మన్, బోర్డు సభ్యులే చూసుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో అన్ని సర్టిఫికెట్, డిప్లమో కోర్సులు ఉంటాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం వృథా కాకుండా 2 వేల మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని చెప్పారు.

# తెల్లకాగితాలపై భూక్రయ, విక్రయాల దరఖాస్తులకు మోక్షం

**మొదటి పేజీ తరువాయి**

సబ్ కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ నాలుగేళ్లు కాలయాపనతో ముందడుగుపడలేదు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన ధరణిలో అన్ని రకాల ఆప్షన్లు లేకపోవడంతో రైతులు చాలా మంది ఇబ్బందులు పడ్డారు. ఇందులో సాదాబైనామా దరఖాస్తులు కూడా ఒకటి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తెల్లకాగితం ఒప్పందాలకు పరిష్కరించి వాటికి చట్టబద్దత కల్పించాలని నిర్ణయించడంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి.

**ఆర్వోఆర్‌తో గ్రీన్ సిగ్నల్..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఆర్ -2024 ముసాయిదా బిల్లులో సాదాబైనామా సమస్యలు పరిష్కరిస్తామని కొత్తం చట్టంలో పొందుపరిచింది. గత చట్టంలో స్వీకరించిన దరఖాస్తులనే కొత్తగా రూపొందించిన 2024 ఆర్వోఆర్ చట్టంలోని సెక్షన్ 6 కింద స్వీకరించిన దరఖాస్తులుగా పరిగణిస్తామని తెలిపింది. సెక్షన్ 6 కింద ఆర్డీవో స్థాయి అధికారితో విచారణ జరిపి సరైన సాదాబైనామాలకు చట్టబద్దత కల్పించేందుకు నిర్ణయించింది. ముందుగా సాదాబైనామాల్లో ఎలాంటి అడ్డంకులు లేని దరఖాస్తులను పరిష్కరించనున్నారు. కొత్తగా దరఖాస్తులు చేసుకోవడం, ఫీజులు కట్టడం వంటివి అవసరం లేదని చెబుతున్నారు. దీంతో సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం కలగనుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభిప్రాయ సేకరణ అనంతరం కొత్త చట్టం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ చట్టంపై పలు జిల్లాల్లోని కలెక్టరేట్‌లో అభిప్రాయ సేకరణ పూర్తైంది. అభిప్రాయ సేకరణలో సైతం రైతు సంఘాల నాయకులు సాదాబైనామాలు పరిష్కరించాలని అధికారులను కోరారు. కాగా కొత్త చట్టం వచ్చిన తర్వాత ప్రభుత్వం పాత దరఖాస్తులతో పాటు కొత్తగా సాదాబైనామా క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**9.24 లక్షల దరఖాస్తులు పెండింగ్.**

తెలంగాణాలో ప్రస్తుతం మోకాపై ఉన్న రైతులకు ఇప్పటి వరకు పట్టా పాస్ బుక్ అందలేదు. దీంతో అవే తెల్ల కాగితాలపై వ్యవసాయం చేసుకుంటున్న వీరికి 2020 ధరణి రూపంలో మరో కొత్త సమస్య



వచ్చింది. భూములు విక్రయించిన వారిపైనే కొత్త పాస్ బుక్‌లు వచ్చాయి. వారికే రైతుబంధు, రుణమాఫీ, ఇతర పథకాలు అందుతున్నాయి. దీంతో తెల్లకాగితాలపై భూములు సాగు చేసుకుంటున్న రైతులు వాటిపై హక్కులు కోల్పోయే పరిస్థితి నెలకొంది. ధరణిలో సాదాబైనామా సమస్యకు ఆప్షన్ లేకపోవడంతో ఏండ్లుగా దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. 2016లో మొదటి సారి రాష్ట్ర ప్రభుత్వం సాదాబైనామాలను క్రమబద్ధీకరించింది. అప్పుడు 11.19 లక్షల దరఖాస్తులు రాగా, 6.15 లక్షల దరఖాస్తులను పరిష్కరించి పట్టాలు జారీ చేసింది. 3 లక్షల దరఖాస్తుల్లో ఆధారాలు లేవని తిరస్కరించగా, మిగతా 2.4 లక్షల దరఖాస్తులు పెండింగ్ ఉంచింది. ఆ తర్వాత 2020లో అవకాశం కల్పించి దరఖాస్తులు తీసుకున్నారు.

ఆర్వోఆర్ 1971 చట్టం అమలులో ఉన్నప్పుడు 2.4 లక్షల దరఖాస్తులు, 2020 కొత్త రెవెన్యూ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత తీసుకున్న దరఖాస్తులు 7.20 లక్షలతో కలిపి 9.24 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 2020 అక్టోబర్ 29న కొత్త రెవెన్యూ చట్టం అమల్లోకి రావడంతో ఈ చట్టంలో తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులకు సాదాబైనామాలను పరిష్కరించే అధికారాలు కట్టబెట్టలేదు. కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాతనే రెండో సారి దరఖాస్తులు స్వీకరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ చట్టంలో సాదాబైనామా దరఖాస్తులు పరిష్కరించే వెసులుబాటు కల్పించకపోవడం గమనార్హం. అటు ధరణి వెబ్ సైట్‌లోనూ ఆప్షన్ లేకపోవడంతో దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉండిపోయాయి.

**ఏండ్లుగా మోకా మీద ఉన్నా**

ఏండ్లుగా మోకా మీద ఉన్న సాదాబైనామా రైతులకు పర్మినెంట్ పట్టాకు మోక్షం కలగడం లేదు. 1948 నుంచి 1970 వరకు సాదాబైనామాలు తహసీల్దార్లు క్రమబద్ధీకరించేవారు. అనంతరం అప్పటి సర్కార్ 1948 చట్టాన్ని సవరించి 1971 చట్టం అమల్లోకి తెచ్చింది. దీంతో కొత్త చట్టంలో తీసుకొచ్చిన నిబంధనలతో తెల్లకాగితాలపై రాసుకున్న ఒప్పందాల లావాదేవీలు నిలిచిపోయాయి. భూమి కొనుగోలు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉండాలనే నిబంధనతో సాదాబైనామాకు బ్రేక్ పడింది. కాగా, 1989లో ఈ చట్ట సవరణ చేసి మళ్లీ తహసీల్దార్లకు క్రమబద్ధీకరణ అధికారం కల్పించారు. 1989, 2000, 2016, 2020 నాలుగు సార్లు సాదాబైనామా క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు స్వీకరించారు. అయితే 2020 కొత్త రెవెన్యూ చట్టం వచ్చిన తర్వాత తహసీల్దార్లకు మరోసారి క్రమబద్ధీకరణ చేసే అవకాశం లేకుండా పోయింది. ధరణి వచ్చిన తర్వాత డిజిటల్ రికార్డులనే రెవెన్యూ రికార్డులుగా చూస్తున్నారు. దీంతో సాదాబైనామా క్రమబద్ధీకరించాలంటే 2020 ఆర్వోఆర్ చట్టాన్ని సవరించాలని గతంలోనే డిమాండ్ లు వచ్చాయి. ఈనేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఆర్వోఆర్ చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని నిర్ణయించడంతో నాలుగేండ్ల తరువాత వాటికి మోక్షం కలగనుంది.

# రాష్ట్రంలో ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటుకు సర్కార్ నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ హైవే యాక్సిడెంట్ లైఫ్ లైన్ ఇనీషియేటివ్ (తల్లి), తెలంగాణ లైఫ్ లైన్ ఫర్ మెడికల్ ఎమర్జెన్సీ (టెల్‌మీ) పేర్లలో ఒక దాన్ని పెట్టే అవకాశం ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం తెలంగాణలో 9 జాతీయ రహదారులు, ఒక రాష్ట్ర రహదారి ఉంది. ఇప్పటికే ఎన్‌హెచ్ 65(హైదరాబాద్- విజయవాడ)పై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద ఓ ప్రైవేటు సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ట్రామాకేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. కాగా ప్రస్తుతం జాతీయ, రాష్ట్ర రహదారులపై నెలకు సగటున 12 వేలకు పైగా ట్రామా కేసులొస్తున్నాయి. రోజుకు సగటున 425 కేసులు నమోదవుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ మధ్య 51,405 కేసులు నమోదయినట్లు వైద్య శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో రెండు రకాల ఎమర్జెన్సీలున్నాయి. ఒకటి నాన్ వెహిక్యులర్ ట్రామా, రెండోది వెహిక్యులర్ ట్రామా. నాన్ వెహిక్యులర్ ట్రామాలో కాలిన గాయాలు, ఆత్మహత్యాయత్నాలు, రేప్ కేసులు, కత్తిపోట్లు, గన్‌షాట్స్, కరెంటు షాక్‌లు, నీళ్లలో మునిగిపోవడం లాంటివి వస్తాయి. వెహిక్యులర్ ట్రామాలో రోడ్డు, రైలు ప్రమాదాలు వస్తాయి. కాగా, గ్రామీణ ప్రాంతాల్లో నాన్ వెహిక్యులర్ కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్య శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో గ్రామీణ ప్రాంతాల్లో 11,178, పట్టణ ప్రాంతాల్లో 8,377, గిరిజన ప్రాంతాల్లో 1,697 నాన్ వెహిక్యులర్ కేసులొచ్చాయి. వెహిక్యులర్ కేసులు కూడా సుమారుగా ఇదే నిష్పత్తిలో నమోదయ్యాయి.

**మూడు దశల్లో ఏర్పాటు..**

వచ్చే నెల నుంచి మొదటి దశ ట్రామా కేర్ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా వైద్య ఆరోగ్య శాఖ కసరత్తులు చేస్తోంది. మొత్తంగా మూడు దశల్లో వీటిని పూర్తి చేయనుంది. మొదటి, రెండో దశల్లో 24 చొప్పున, మూడో దశలో 26 చొప్పున 74 ట్రామాకేర్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులకు(వంద పడకలకు పైగా ఉన్నవి) అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ప్రధాన రహదారికి పక్కనే కాకుండా లోపలికి సుమారు ఒకటి రెండు కి.మీ. దూరంలో వీటిని తీసుకువస్తామని వైద్యవర్గాలు వెల్లడించాయి. రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారు గోల్డెన్ అవర్ మిస్ అవుతున్నారు. సర్కారీ దవాఖానాలకు వస్తే వెంటనే వారికి వైద్యం అందడం లేదు. కొన్నిసార్లు కనీస వైద్య సేవలందించలేని పరిస్థితి ఉంటోంది. స్పెషాలిటీ వైద్యులు లేకపోవడంతో ఇతర ఆస్పత్రులకు పంపిస్తున్నారు. దాంతో పెద్దాస్పత్రులపై భారం పడుతోంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ట్రామా కేర్ కేంద్రాలను భారీగా ఏర్పాటు చేస్తోంది. ఇవి ఐదంచెల వ్యవస్థలో పనిచేస్తాయి. మొదట ప్రమాదం జరగ్గానే క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలిస్తారు. రెండో అంచెలో బాధితులను అత్యవసర విభాగంలో ఉంచి, వైద్య సేవలందిస్తారు. మూడో దశలో డ్యామేజ్ కంట్రోల్ సర్జరీలు, నాలుగో దశలో కచ్చితమైన సంరక్షణ, ఐదో దశలో రిహాబిటేషన్ ఉంటుంది. మొదటి మూడు దశల్లో ట్రామా కేర్ కేంద్రాల్లో వైద్య సేవలందుతాయి. నాలుగు, ఐదు దశలో రిఫరల్ ఆస్పత్రులకు పంపుతూ, ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్య సేవలందిస్తారు.

**ట్రామాకేర్ కేంద్రాల్లో ఎవరెవరు ఉంటారంటే**

ఒక్కో ట్రామా కేర్ కేంద్రంలో 73 మంది వైద్య సిబ్బంది ఉంటారు. ఇందులో ఇద్దరి చొప్పున ఆర్థోపెడిక్ సర్జన్, జనరల్ సర్జన్, అనస్తీషియలిస్ట్, రేడియోగ్రాఫర్, సీ.టీ టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్, పైలట్ డ్రైవర్ ఆరుగురు చీఫ్ మెడికల్ ఆఫీసర్లు, 24 మంది స్టాఫ్‌నర్సులు, ఆరుగురి చొప్పున ఏఎన్ఎంలు, ఓటీ టెక్నీషియన్లు ఉంటారు. అలాగే ఎమర్జెన్సీ రూమ్ టెక్నీషియన్లు నలుగురు, ఒక బయోమెడికల్ టెక్నీషియన్, మరో 12 మంది సహాయక సిబ్బంది ఉంటారు. మొదటి దశలో ఏర్పాటయ్యే ట్రామా కేర్ కేంద్రాల్లో పని చేసే వీరందరి జీత భత్యాలకు నెలకు రూ.21.36 కోట్లు అవుతుందని వైద్య శాఖ అంచనా వేసింది.

**ట్రామా కేర్ కేంద్రాల బలోపేతానికి రూ.1,116 కోట్లు**

వచ్చే ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 74 ట్రామాకేర్ కేంద్రాల కోసం రూ.1,116 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఆ కేంద్రాలను మరింత బలోపేతం చేయడంతో పాటు యంత్ర పరికరాల కొనుగోలు, వైద్య సిబ్బంది జీత భత్యాలు, అంబులెన్స్‌ల నిర్వహణ, బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు, టెలీ మెడిసిన్ కేంద్రాలు, ఇతరత్రా ఖర్చులన్నీ కలిపి అంత అవుతుందని అంచనా వేశారు.

తొలి ఏడాది రూ.138 కోట్లు, రెండో ఏడాది రూ.206 కోట్లు, మూడో ఏడాది రూ.303 కోట్లు నాలుగో ఏడాది రూ. 220 కోట్లు, ఐదో ఏడాది రూ. 248 కోట్లు అవుతుందని వైద్య శాఖ అంచనా వేసింది.

# పండ్లతోటలను ప్రోత్సహించేందుకు సర్కారు సన్నాహాలు

అందిస్తోంది. ఈ నేపథ్యంలో హార్టికల్చర్ డిపార్ట్ మెంట్ అధికారులు నరేగాను అనుసంధానించి ప్రతి మండలానికి 50 ఎకరాల్లో పండ్లతోటల సాగును ప్రోత్సహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా రాష్ట్రంలో ఐదెకరాలలోపు సాగుభూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులకు రాయితీ కల్పించి పండ్లతోటలను ప్రోత్సహించాలని ప్లాన్ చేస్తున్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, నరేగా శాఖల సమన్వయంతో రైతులను ఎంపిక చేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న పండ్ల అవసరాలకు అనుగుణంగా మామిడి మినహా ఇతర పండ్లను వేరే రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి ఉంది. దీంతో పండ్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అలాగే పండ్లకు మార్కెట్‌లో డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పండ్లతోటల సాగును పెంచేందుకు సర్కారు చర్యలు చేపట్టింది.

**మొదటి దిగుబడి వచ్చే వరకు సాయం**

రాష్ట్రవ్యాప్తంగా మండలానికి 50 ఎకరాల విస్తీర్ణంలో పండ్లతోటలకు రాయితీ కల్పించాలని ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకుంది. డిమాండ్ ఉన్న తోటలను పండించే రైతులకు ప్రోత్సాహకాలను అందించాలని నిర్ణయించింది. మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, సీతాఫలం, జీడిమామిడి, సపోట, ఆపిల్ బేర్, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ పంటలతో పాటు పొలం గట్లపై వేసుకునే కొబ్బరి తోటలు, నేరేడు, కరోంద (వాక్కాయ), చింత చెట్లు, మునగ ఇలా 16 రకాల పండ్లతోటల పెంపకానికి సబ్సిడీ అందించనున్నారు. ఉపాధి జాబ్ కార్డు, ఐదెకరాలలోపు సాగుభూమి ఉన్న రైతులకు అవకాశం కల్పిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతి మండలానికి 50 ఎకరాల చొప్పున పండ్లతోటలను సాగు చేయించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం అర్హులైన రైతుల నుంచి అప్లికేషన్లు స్వీకరిస్తున్నారు. మొక్కలను వంద శాతం రాయితీపై అందిస్తున్నారు. ఈ పథకం కింద ఎంపికైన రైతులకు పండ్లతోటల సాగుకు మూడేళ్ల వరకు నిర్వహణ ఖర్చు చెల్లిస్తారు. ఎంపికైన రైతుల భూమి సారాన్ని బట్టి హార్టికల్చర్ అధికారుల సూచనల మేరకు పండ్లతోటలను ఎంపిక చేస్తారు.

# మరింత సులభంగా రుణాలను పొందడానికి తెరపైకి యూఎల్ఐ

న్యూ ఢిల్లీ, ఆగష్టు 26 (తీన్మార్ న్యూస్): యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఇప్పుడు తెలియని వాళ్లు ఉండరు. డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థలో ఇదొక సంచలనం. పేటీఎం, ఫోన్ పే లాంటి యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ పేమెంట్‌లు జరిపే ప్రతి ఒక్కరికీ ఇది సుపరిచితమే. గ్రామీణ స్థాయిలోనూ డిజిటల్ చెల్లింపులకు శ్రీకారం చుట్టింది యూపీఐ. అదే తరహాలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పుడు కొత్తగా యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. మరింత సులభంగా రుణాలను పొందడానికి యూఎల్ఐని తెరపైకి తెస్తోందని ఆర్బీఐ. ఈ ప్లాట్‌ఫామ్ కూడా మరో సంచలనానికి తెర తీస్తుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. దేశంలో రుణాల మంజూరు వ్యవస్థను మరింత వేగవంతం చేయడం దీని ఉద్దేశం. ఇది లెండింగ్ సెగ్మెంట్‌ను, ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చివేయగలదని భావిస్తున్నారు. రుణాలు పొందడంలో ఇబ్బందులను తొలగించేలా యూఎల్ఐని రూపొందించినట్లు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో శక్తికాంత దాస్ మాట్లాడారు. పైలట్ ప్రాజెక్ట్‌గా యూఎల్ఐని ప్రారంభించినట్లు వివరించారు. ఇందులో ఎదురయ్యే సాంకేతికపరమైన ఇబ్బందులను గుర్తించి పూర్తిస్థాయిలో దేశవ్యాప్తంగా యూఎల్ఐని అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను రూపురేఖలను యూపీఐ మార్చినట్లే దేశంలో రుణాలు ఇచ్చే విధానాన్ని కూడా యూఎల్ఐ మార్చివేస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. గ్రామీణ రుణ గ్రహీతలకు ఇది మరింత ఉపయోగపడుతుందని, వారి అవసరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించినట్లు చెప్పారు. జన్‌ధన్ యోజన, ఆధార్, యూపీఐ తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థను మరింత వేగంగా పరుగులు పెట్టించేలా, రుణాల జారీని మరింత వేగవంతం చేసేలా యూఎల్ఐ కూడా ఓ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతుందని శక్తికాంత దాస్ వ్యాఖ్యానించారు. జామ్-యూపీఐ-యూఎల్ఐలను ఆయన త్రిమూర్తులుగా అభివర్ణించారు.

# రుణమాఫీకాని రైతులకు సర్కార్ ప్రత్యేక చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

రియాప్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించింది. ఈ యాప్ ను ఆదివారం అన్ని జిల్లాల వ్యవసాయాధికారులు, డివిజన్, మండల అధికారులు, విస్తరణాధికారులకు పంపించారు. రుణమాఫీ వర్తించని వారి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయి సమాచారం తెలుసుకుని యాప్ లో స్థానిక పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించింది. ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా కొందరి రైతుల వివరాలను నమోదు చేసి పరీక్షించాలని అధికారులను ఆదేశించింది. మంగళవారం నుంచి సర్వే ద్వారా యాప్ లో వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసినా తమకు మాఫీ కాలేదని రైతులు వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి అకౌంట్లను చెక్ చేసినప్పుడు రేషన్ కార్డు లేదని, చాలా మందికి కుటుంబ నిర్ధారణ కావాల్సి ఉందనే కారణాలు తెలిసాయి. రుణమాఫీ వర్తించని వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక యాప్ ను రూపొందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగా యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇక వ్యవసాయాధికారులు ముందుగా రుణఖాతాలు, ఆధార్ కార్డులను చెక్ చేస్తారు. తర్వాత కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకుంటారు. ఈ వివరాలను యాప్ లో అప్ లోడ్ చేస్తారు. రుణాలున్న భార్యాభర్తలే కాకుండా 18ఏండ్లు నిండిన వారి కుటుంబ సభ్యుల ఫొటోలు తీసుకుంటారు. ఆ తర్వాత కుటుంబ యజమానితో ధ్రువీకరణపత్రం తీసుకుంటారు. లోన్ కు సంబంధించిన ఖాతా, బ్యాంకు బ్రాంచి వివరాలతోపాటు రుణమాఫీ కోసం కుటుంబ సభ్యుల వివరాలను ఇష్టపూర్వకంగా రాసి ఇస్తున్నట్లు పేర్కొంటూ సంతకంతోపాటు మొబైల్ నెంబర్ రాసి ఇవ్వాలి. వీటిని గ్రామ కార్యదర్శి సంతకం చేయాలని వ్యవసాయశాఖ తెలిపింది.

# విష జ్వరాలతో అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

**మొదటి పేజీ తరువాయి**

బాధపడుతున్నారని తెలిపారు. తెలంగాణలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు హరీష్ రావు. అయితే ప్రభుత్వం ఇప్పటి వరకు దీనిపై ఒక్క సమీక్ష కూడా చేయలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు కూడా అందుబాటులో లేవని మండిపడ్డారు. రాష్ట్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని, హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్ లాంటి జిల్లాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, ఆసుపత్రులు రోగులతో నిండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు హరీశ్‌రావు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో కూడా బెడ్స్ దొరకని పరిస్థితి ఉందని, ఆ స్థాయిలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ముందుగా ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవాలని కోరుతున్నారు. విష జ్వరాలు, డెంగ్యూపై సమీక్షలు చేయకుండా ప్రభుత్వం, విపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు హరీశ్‌రావు.

# ఐదు నెలలగా జైలులోనే ఎమ్మెల్సీ కవిత

**మొదటి పేజీ తరువాయి**

కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఆమె ఇటీవలే తీవ్ర అస్వస్థతకు గురికాగా, ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మార్చి 15వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది. కవిత మార్చిలో జైలుకు వెళ్లగా జూలై 16న తొలిసారి అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి కావేరి బవేజా దృష్టికి తీసుకెళ్లారు. కవిత విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే ఆమెకు వైద్యం అందిస్తున్నారు. మళ్లీ ఆగస్టు 22న కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఢిల్లీ ఎయిమ్స్‌కు కవితను తరలించి ఆమె భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి జైలుకు తరలించారు. ఆమె సుమారు ఐదున్నర నెలల నుంచి జైలులోనే ఉన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఆమె సుమారు 11 కేజీల బరువు తగ్గారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మోడీ ఆశలు ఫలించేనా

రష్యా-యుక్రెయిన్ యుద్ధాన్ని మోదీ ఒక్కరు ఒంటి చేత్తో ఆపగలరా..? ఇదంతా జరిగే పనేనా..? ఇలా ప్రపంచవ్యాప్తంగా రకరకాల వాదనలు. నిజానికి రెండు దేశాలు యుద్ధంలో పీకల్లోతు మునిగిపోయాయి. ఇరువైపులా చెప్పుకోలేనంతగా తీవ్రమైన నష్టం వాటిల్లింది. పైగా వాటికి ఏదో ఒక పక్కన చేరి ఆయుధాలు, ఆర్థికసాయం అందిస్తూ కొట్టుకుచావండని ఎంకరేజ్ చేసే దేశాలే అన్నీ. కానీ భారత్ అలా చేయులేదు. అందరూ బాగుండాలి.. అందులో మనముండాలన్నట్లు.. మధ్యవర్తిత్వం చేసేందుకు ముందడుగు వేసింది. కోపంతో రగులుతున్న కళ్లలో శాంతి, కరుణ చూడాలని ఆలోచిస్తోంది. అది సక్సెస్సవుతుందా..? ఫెయిలవుతుందా..? అనేది తర్వాత.. కనీసం ఆదిశగా ప్రయత్నమైనా చేస్తున్నారు ప్రధాని మోదీ. యుద్ధం.. అది మిగిల్చే విషాదం .. దాన్ని మాటలకు వర్ణించలేం. ప్రస్తుతం రష్యా-యుక్రెయిన్‌ది అదే పరిస్థితి. ఒకరు వెనకడుగు వేయరు.. ఇంకొకరు వెనక్కి తగ్గేదేలేదంటారు. కానీ బలవుతోంది మాత్రం ప్రజలు, సైనికులు. ఈ జనరేషన్ ఎప్పుడూ చూడని యుద్ధవిధ్వంసాన్ని అటు రష్యా-యుక్రెయిన్ , ఇటు పాలస్తీనా , ఇజ్రాయెల్ చవి చూశాయి. ఇవి మెల్లగా ప్రచ్ఛన్న యుద్ధంగా ఆవిర్భవిస్తుందేమోనన్న అనుమానాలు పీక్స్‌కు చేరాయి. అలాంటి సమయంలో భారత్ ఐక్యరాజ్యసమితి నుంచి.. జీ20 సదస్సు, జీ7 సమ్మిట్ వరకు అడుగడుగునా శాంతి కోసమే పరితపిస్తూ వచ్చింది. 2022లో మొదలైన యుద్ధం.. ఇంకా కొనసాగుతోంది. ఎవరి స్వార్థప్రయోజనాల కోసం వాళ్లు ఆయా దేశాల జట్లలో చేరిపోయారు. కానీ.. భారత్ అలా చేయలేదు. తాము యుద్ధాన్ని కోరుకోవడం లేదని తేటతెల్లం చేసింది. వార్ వల్ల ఆస్తి, ప్రాణనష్టం తప్పితే అభివృద్ధి ఉండదని.. కోలుకోవడం కష్టమని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ఆపాలనే ఉక్రెయిన్ అధ్యక్షుడిని 2023 మేలో జపాన్‌లో జరిగిన ఉ-7 శిఖరాగ్ర సమావేశంలో మోదీ జెలెన్‌స్కీని తొలిసారి కలిసినప్పుడు చెప్పారు. రష్యా, యుక్రెయిన్ యుద్ధం మొదలైనప్పట్నుంచి.. ఇప్పటివరకు నాటో దేశాలు తప్ప మరే ఇతర దేశం కూడా యుక్రెయిన్‌లో పర్యటించలేదు. ఆ విధంగా చూస్తే మోదీ వేసిన ముందడుగు ఎంతో ప్రత్యేకమైందనేది అంతర్జాతీయ రాజకీయాలను విశ్లేషిస్తున్నవాళ్లు చెబుతున్నమాట. ష్యా ? యుక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమై రెండున్నరేళ్ళ కావొస్తోంది. రెండు దేశాలు చాలా తీవ్రంగానే ఆస్తి, ప్రాణనష్టాన్ని చవిచూశాయి. అగ్రదేశాలన్నీ ఈ యుద్ధానికి ఆజ్యం పోస్తున్నాయే కానీ.. ఎవరూ శాంతి చర్చల దిశగా అడుగులు వేయలేదు. ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానంతో.. ఈ ఏడాది జులై 8న మాస్కోలో పర్యటించారు ప్రధాని మోదీ. ఈ టూర్‌లో పుతిన్ -మోదీ ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ఇది ప్రపంచ దేశాల్లో అనేక ప్రశ్నలకు తావిచ్చిందిపుతిన్, మోదీ కలిసిన ఫోటోలు, వీడియో లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అదే సమయంలో ఈ టూర్‌పై యుక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. యుక్రెయిన్‌పై వరుసగా దారుణాలకు పాల్పడుతున్న రష్యాతో.. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ అంత సన్నిహితంగా ఉండటమేంటని ప్రశ్నించారు. మోదీ, పుతిన్ ఫ్రెండ్లీ హగ్ రోజే కీవ్‌లోని పిల్లల ఆసుపత్రిపై రష్యా దాడి జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ పోస్ట్ పెట్టారు జెలెన్‌స్కీ. ఆ సమయంలో భారత్ వైఖరిని యుక్రెయిన్ తప్పు పట్టిందన్న ప్రచారం జోరుగా జరిగింది. నిజానికి రష్యా అధ్యక్షుడితోనూ మోదీ శాంతి చర్చలే జరిపారు. రష్యా- యుక్రెయిన్ వార్ విషయంలో, భారత్ చాలా స్పష్టమైన, స్థిరమైన వైఖరినే కొనసాగిస్తోంది. దౌత్య చర్చల ద్వారానే ఈ ఘర్షణ పరిష్కారమవుతుందని తెలిపింది. అప్పుడే శాంతి నెలకొంటుందని తేల్చి చెప్పింది. అందుకే, చర్చలు అత్యంత అవసరమని భావించినట్లు మోదీ పుతిన్ ముందు స్పష్టం చేశారు. ఇప్పుడు నెల రోజుల వ్యవధిలోనే జెలెన్‌స్కీతో యుక్రెయిన్‌లో సమావేశమయ్యారు. ఆయనతోనూ యుద్ధం వద్దని వారించే ప్రయత్నమే మోదీ చేశారు. ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన మార్గాల ద్వారా మాత్రమే శాంతి స్థాపన సాధ్యమవుతుందని కుండబద్దలుమోదీ యుక్రెయిన్ పర్యటనపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ పర్యటనతో యుద్ధం ముగుస్తుందని ఆశిస్తున్నట్లు భావిస్తున్నామన్నారు. చాలా మంది దేశాధినేతలు, ప్రభుత్వాధినేతలు ఉక్రెయిన్ వెళ్లారు. కానీ భారత ప్రధాని టూర్ ఘర్షణకు ముగింపు పలకాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు.. మోదీ పర్యటనతో ఎంతోకొంత మార్పును ఆశించొచ్చని ప్రపంచదేశాలు కూడా ఎదురు చూస్తున్నాయని. యుక్రెయిన్ టూర్‌కు ముందు నుంచే ఆ దేశాన్ని యుద్ధం విరమించమని సూచించేలా సంకేతాలు పంపుతూ వచ్చారు భారత ప్రధాని. యుక్రెయిన్ కంటే ముందు పోలాండ్‌లో పర్యటించారు. అక్కడ కూడా మోదీ శాంతి, స్థిరత్వం, దౌత్యం, స్నేహంపైనే ఎక్కువగా మాట్లాడారు. సంక్షోభ సమయంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం మొత్తం మానవ జాతికే పెద్ద సవాలుగా మారుతోందన్నారు. తాము శాంతి, స్నేహం కోసం ఎవరితోనైనా చర్చలకు మద్దతిస్తున్నామని స్పష్టం చేశారు. యుద్ధభూమిలో ఏ సమస్యకూ పరిష్కారం ఉండదని తాము బలంగా విశ్వసిస్తున్నామన్నారు. ఇటు పోలాండ్‌తో బలమైన సంబంధాలను కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యాపార, ఇతర వాణిజ్య, ఆర్థిక సంబంధాలపైనా చర్చించారు. మేకిన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్ నినాదం వినిపించారు. కలిసి నడుస్తూ.. పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడి కేంద్రం- 1 లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### కృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొన్న చిన్నారులు



పాలకవీడు, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ అంగన్వాడి కేంద్రం -1 లో నేడు కృష్ణాష్టమి సందర్భంగా అంగన్వాడీ టీచర్ వసుంధర పిల్లలతో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో టీచర్ వసుంధర మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడని, ఆయన జీవితం మానవాళికి గొప్ప సందేశం అని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలకు మానసిక ఉల్లాసం కలుగుతుంది, పండుగ గురించి ప్రాముఖ్యత తెలుస్తుంది అని శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి ఆదర్శం అన్నారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఆశీర్వదించి, స్వీట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి శేషు, వెచ్చల శ్రీకాంత్, ఏ ఎల్ ఎం ఎస్ కమిటీ సభ్యులైన అంబటి అరుణకుమారి, షేక్ రమీజా, షేక్ జరీనా, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

# కృష్ణా గోపికల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



పాలకవీడు, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలంలో కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులను వారి కుటుంబసభ్యులు కృష్ణుడు, గోపికలు వేషధారణ వస్త్రాలతో చూడముచ్చటగా అలంకరించి మురిసిపోయారు. ఆ కృష్ణా భాగవానుడికి ప్రత్యేక పూజలు చేసి ఆయన లోని మంచి గుణాలు చిన్నారులకు ప్రాప్తించాలని కోరుకున్నారు. చిన్ని చిన్ని బాలలు ప్రత్యేక వేషధారణలో వారి అభినయం, నటన పలువురిని ఆకట్టుకుంది.

# పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేయాలి

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన



ఆత్మకూర్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): మూడుమల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలో పూజారిగా పని చేస్తున్న బ్రాహ్మణ కులానికి చెందిన చక్రపాణి అనే వ్యక్తి ఈ నెల 18వ తారీఖున మూడమల్ గ్రామంలో దళిత యువజంట ఓబులేష్ మరియు అంబిక వివాహాన్ని మూడుమల గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠం లోపల జరగనివ్వకుండా మఠం బయటే చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ దళిత యువజన అవమానం పరచడం జరిగిందని స్వయాన అతను ఒక ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అగ్రకుల అహంకారంతో పూజారి చక్రపాణి ఆ దళిత యువజంట పెండ్లిని గుడిలో జరగనివ్వకుండా పైగా ఇలా ఆదేశించమన్న పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందర నిరసన వ్యక్తం చేశారు. చక్రపాణిని అరెస్టులు చేయలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా వారు డిమాండ్ చేశారు.

ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దండు శ్రీనివాసులు,ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోంబాబు,సీనియర్ నాయకులు అజపాగ మాసన్న,దేవరపల్లి కురుమన్న, హమాలి సంఘం అధ్యక్షులు రాజు, నెలివిడి అంజి, హెూటల్ పరమేష్, శేఖర్, హమాలి కురుమన్న,రిక్షా కూర్మన్న,ప్రకాష్, దశరథ,జూరాల మధు, మోట్లంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు హాజరైన మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద్



గోవిందరావుపేట, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): సోమవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో తలశిల చిట్టెమ్మ ఇటీవల మరణించగా వారి దశదినకర్మలకు హాజరై వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్. ఈ కార్యక్రమంలో వారి వెంట తలశిల రామారావు తలశిల వెంకటేశ్వరరావు కొటాడి విజయ్ భాస్కర్ దేవేందర్ తదితరులు పాల్గొని వారి ఆత్మ శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత

### సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ



ఆత్మకూర్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మోట్లంపల్లి గ్రామానికి చెందిన బోయ కిందికేరి నాగేష్ ఆగస్టు 4వ వ తేదీన తన యొక్క పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మోటార్ సైకిల్ పై తన యొక్క మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే స్థానిక ఆత్మకూర్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్ లో అప్లై చేయగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధ్యతని ఫోన్ ని సోమవారం రోజు ఆత్మకూర్ పోలీసులు ట్రస్ట్ చేసి రికవరీ చేసి బాధితునికి ఎస్సై నరేందర్ మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ ని ఎవరైనా దొంగలించినా లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను https://www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సి ఐ ఆర్ నూతన అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# ఐఎన్టియుసి జాతీయ వార్షికోత్సవ సభకు హాజరైన బోరింగ్ శ్రీనివాసులు



ఆత్మకూరు, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ఐ ఎన్ టి యు సి జాతీయ వార్షికోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బోరింగ్ శ్రీను న్యూఢిల్లీలో జరిగే నార్త్ ఎవెన్యూ ఎమ్ పి ఎస్ క్లబ్ కు ఆయన హాజరయ్యారు జాతీయ మహాసభలను పురస్కరించుకొని సమావేశానికి హాజరైన నేషనల్ ప్రెసిడెంట్ స్వామినాథ్ జైస్వాల డాక్టర్ బుద్ధారం మురారి ఆయన శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై హక్కులపై కార్మికులపై చిన్న చూపు చూస్తున్న ప్రైవేట్ కంపెనీలో ఉక్కు పాదం మోపాలని ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండే విధంగా ఐఎన్టియుసి ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# సీసీ కెమెరాలపై అవగాహన

### సీసీ కెమెరాల వల్ల నేరాలను అరికట్టవచ్చు
### ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
### ఆత్మకూరు సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్



ఆత్మకూర్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం రేచింతల గ్రామంలో ఆత్మకూరు మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యత గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆత్మకూరు సెంట్రల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ లు మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల నేరాలు అరికట్టవచ్చని, జరిగిన నేరాలను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని, రోడ్డు ప్రమాదాలు నివారణకు మరియు రోడ్డు ప్రమాదాలలో వాహనాలను గుర్తించుటకు, దొంగతనాలను అరికట్టడానికి దొంగతనం కనుగొనుటకు, ప్రధాన కూడలిల వద్ద మహిళలకు మరియు వృద్ధులకు చిన్న పిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు సీసీ కెమెరా వల్ల రక్షణ ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. గ్రామంలోని పెద్దలు యువకులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు తమ వంతు సహాయంగా చందాలు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రేచింతల గ్రామ మాజీ సర్పంచ్ రాఘవేందర్, మాజీ ఎంపిటిసి బీసన్న, మాజీ జెడ్పిటిసి బాలకృష్ణ, వెంకట్రాంరెడ్డి, యాదయ్య, పోలీస్ శాఖ సిబ్బంది బాలరాజు, రాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





ఆత్మకూరు, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో గోపాలకృష్ణ యాదవ సంఘం చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలవుట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమరచింతలో మదర్ థెరిస్సా 114వ జయంతి వేడుకలు

### నవోదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విగ్రహానికి నివాళులర్పించిన టిపిసిసి కల్లుగీత సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్



అమరచింత ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత పట్టణ కేంద్రంలో మదర్ తెరిసా 114వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి టీపీసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అనంతరం వారు మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పేద ప్రజలకు బట్టల పంపిణీ చేశారు మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, అమరచింత పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోసిరిగారి విష్ణు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హన్మంతు నాయక్, దాస్ సవరన్న, నవోదయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్యామ్ సుందర్, కార్యదర్శి సాంసోను, అరుణ్ మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఆఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్ డిమాండ్




అమరచింత, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయని సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఆఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. సోమవారం అమరచింతలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళన గురవుతున్నారని విద్యా సంస్థ యజమానులు విద్యార్థులచే స్కాలర్షిప్ డబ్బులు వసూలు చేస్తున్నారని అలా వసూలు చేస్తేనే సర్టిఫికెట్లు ఇస్తున్నారని తెలిపారు. 2021-22 సంవత్సరం నుంచి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థులు యువకులు సమైక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు షోయబ్. నవాబ్. మహిబ్. విశాల్. అనురాగ్. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి సీతక్క

### లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం



గోవిందరావుపేట, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన సందర్భంగా జిల్లా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా గోవిందరావుపేటలో సోమవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,

ఎస్పి షభరిష్ లతో కలిసి గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సును సందర్శించారు. గవర్నర్ బసచేసే అతిథి గృహంతో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించే స్థలాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామప్ప రామప్ప దేవాలయం, హరిత కార్టేజిలు, బండ్ సుందరికరణ ఏర్పాట్ల పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

తెలంగాణ గవర్నర్ నూతనంగా నియామకమైన అనంతరం మొదటి పర్యటన ములుగు జిల్లాకు రావడం చాలా సంతోషకరమని మంత్రి తెలిపారు. మొదటిసారిగా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, మొదటగా జిల్లాకు చేరుకొని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కొద్ది సమయం విశ్రాంతి తీసుకుంటారని అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా లోని పలు సమస్యలపై అభివృద్ధి పనులపై సమావేశంలో పాల్గొంటారని, సమావేశం ముగిసిన అనంతరం ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శిస్తారని, అనంతరం భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కోటగులను సైతం సందర్శిస్తారని తెలిపారు. అక్కడి నుంచి గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలోని లక్నవరం సరస్సును సందర్శించి రాత్రి లక్నవరం సరస్సు ఐలాండ్ లో బస చేస్తారని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాకు మొదటిసారి వస్తున్న గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలుకాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకునే గవర్నర్ కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకుపలు సూచనలు చేశారు. మొదటిసారి వెనుకబడ్డ ములుగు జిల్లాలో పర్యటించడం ద్వారా జిల్లాకు కావలసిన అభివృద్ధి పనుల్లో వారి సహాయ సహకారాలు ఉండాలని ఆశిస్తున్నామని, టూరిజం జిల్లాను మరింత అభివృద్ధి చెందేలా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి మహేష్ బాబా సాహెబ్ గీతే, ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్ జి, ఆర్డీఓ కె.సత్య పాల్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నడికూడ, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తికి గ్రామానికీ చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల ఇంద్రసేనారెడ్డి మరియు రఘుపతి రెడ్డి ఎన్ఆర్ఐ కాంగ్రెస్ నాయకుడు పోచంపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి ప్రతాపరెడ్డి, కొత్త ఈశ్వర్ రెడ్డి, పింగిలి సురేందర్ రెడ్డి, ఊర రవీందర్ రెడ్డి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.రామన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





ఆత్మకూర్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి,శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు మరియు ఉట్టి కార్యక్రమంను ఏర్పాటు చేసి చిన్నారులతో ఉట్టిని కొట్టించి విద్యార్థులతో ఆనంద ఉత్సవాలతో కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్,ప్రిన్సిపాల్ శ్రీమతి ఆన్సి శ్రీధర్ గౌడ్ , వైస్ ప్రిన్సిపాల్ నాయక్ , సిన్ని మేడమ్, సింగోటం, ఐఐటి డీన్ క్రాంతి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని





### కృష్ణుడికి పూజలు చేసి,మొదటి ఉట్టి కొట్టిన ఎమ్మెల్యే

హనుమకొండ, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): హనుమకొండ 61వ డివిజన్ ఫాతిమా నగర్ (నాన్య తండా )లో నిర్వహించిన శ్రీకృష్ణష్టమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి భగవాన్ శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల్లో మొదటి ఉట్టికొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి అనగానే ప్రతి ఇంట్లో గోపికమ్మలు, చిన్ని కృష్ణులువేశాధారణతో తల్లితండ్రులు ఎంతో సంబరపడుతారని అన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని గుర్తు చేశారు. భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పిన ప్రతి అంశాన్ని ఆచరణలో నడుపుతూ, రాబోయే తరానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు యువకులు యువకులు పాల్గొన్నారు.

# కృష్ణతత్వం సదా ఆచరణీయం

### భగవద్గీత సారం స్ఫూర్తిదాయకం
### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్





హనుమకొండ, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహహించారు. వేడుకల్లో భాగంగా ఉట్టికొట్టిన దాస్యం వినయ్ భాస్కర్ కోట్టారు. గోపిక, కృష్ణ వేషధారణలో నృత్యాలను చిన్నారులు చేయడం జరిగింది. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా నేడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకొంటున్నారని అన్నారు. సర్వమానవాళికి భగవద్గీత సారాంశం ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని అన్నారు. శ్రీకృష్ణుడు సత్య మార్గాన నడిచారని, ధర్మం వైపు నిలిచారని తెలిపారు. సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పగలు ప్రతీకారాలు లేని సమాజం ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని కోరుకున్నారు. మనం చేసే పనులే మన భవిష్యత్ను నిర్ణయిస్తామన్న కర్మఫల సారాన్ని గొప్ప బోధించిన భగవంతుడు శ్రీకృష్ణుడని కొనియాడారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జోరిక రమేష్, కోటేశ్వర్ రావు, ఖలీల్, జానకిరాములు, రవీందర్ రావు, ప్రభాకర్, వేణు, సంపత్, శ్రీధర్, రఘు, రామ్మూర్తి, వెంకన్న, శరత్, ప్రశాంత్, వీరు, శ్రీకాంత్ చారి, రాకేష్ యాదవ్, ప్రణయ్, కుమారస్వామి, రాజశేఖర్, ప్రవీణ్, పావణి, దేవమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి దూరంగా ఉన్న కట్ట మల్లన్న దేవాలయం

### అభివృద్ధికి కృషి చేస్తానన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): అభివృద్ధికి దూరంగా ఉన్న కట్ట మల్లన్న దేవాలయ అభివృద్ధికి తాను కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంట శివారులోని కట్ట మల్లన్న దేవాలయాన్ని సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. కట్ట మల్లన్న దేవాలయం కలియతిరిగి పురాతన కట్టడాలను నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాలయ అభివృద్ధిపై దేవాలయ అధికారులు పూజారులు, భక్తులు, ప్రజలతో దేవాలయంలో చర్చించారు. మొదటిసారిగా దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకి పూజారులు స్వాగతం పలికి వేదమంత్రోత్సవ మధ్య పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేసి పుష్ప గుచ్ఛం అందించి అందించి ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దేవాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి పకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయుల నాటి దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కట్ట మల్లన్న దేవాలయంలో భక్తుల అవసరాలకు తగ్గట్టుగా భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టాల్సివుందని అన్నారు. దేవాలయ ప్రాచుర్యాన్ని పవిత్రతను కాపాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ ప్రాంత ప్రజలు సహకారం అవసరమని అన్నారు. దేవాలయ భూములను రక్షిస్తూ అభివృద్ధి ప్రణాళికతో అవసరమైన పనులను తన దృష్టికి తీసుకొని వస్తే ప్రభుత్వ పెద్దల సహకారంతో దేవాలయ అభివృద్ధికి తాను కృషి చేస్తానని అన్నారు.

# ఈ నెల 31 వరకు తెలంగాణలో భారీ వర్షాలు..

### హెచ్చరించిన వాతావరణశాఖ



ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని.. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొంది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 27న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. 28న ఉమ్మడి ఆదిలాబాద్తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 29, 30 తేదీల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది.

# నిర్లక్ష్యపు నీడలో నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి

**- వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి**
**- వరుస సంఘటనలతో వివాదాస్పదంగా ఆసుపత్రి**
**- బాధితుల ఫిర్యాదుతో ఇద్దరు డాక్టర్లపై కేసు**




నల్గొండ కలెక్టరేట్: నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని నిర్లక్ష్యపు నీడ వెంటాడుతుంది. నిత్యం వేలాది మంది ప్రజలు చికిత్స కోసం ఆస్పత్రికి వస్తూ ఉంటారు. కానీ ఆస్పత్రిలో వైద్యం చేయడానికి డాక్టర్లు మాత్రం అందుబాటులో ఉండరు. తీరు మార్చుకోవాలని ఉన్నత స్థాయి అధికారులు ఆదేశించినా.. పద్ధతులు మార్చుకోవాలని జిల్లా కలెక్టరే స్వయంగా చెప్పిన సిబ్బంది తీరులో ఏ మాత్రం మార్పు రావడం లేదు. అందుకు ఉదాహరనే నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వరుసగా జరుగుతున్న సంఘటనలు. కుర్చీలోనే మహిళ ప్రసవించిన దారుణ ఘటన జరిగిన రెండు రోజులకే నల్గొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మరో దారుణం వెలుగు చూసింది. డెలివరీ కోసం వచ్చిన గర్భిణీకి వైద్యురాలు, వైద్య సిబ్బంది బలవంతంగా, నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేయడంతో శిశువు మృతి చెందిందని బంధువులు ఆందోళనకు దిగారు.రెండు రోజుల క్రితం నల్లగొండ ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో కుర్చీలోనే మహిళ ప్రసవించింది. ఈ ఘటనపై విచారణ జరిపిన అదనపు జిల్లా కలెక్టర్ పూర్ణచంద్ర ఇందుకు బాధ్యులైన డ్యూటీ డాక్టర్ తో పాటు 5 గురు స్టాఫ్ నర్సులు లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అందుకు నిరసనగా శనివారం మధ్యాహ్నం నుండి ఆసుపత్రి డాక్టర్లు, నర్సులు,డ్యూటీలు వదిలి సమ్మె చేస్తూ ఆందోళన చేపట్టారు.ఇదే సమయంలో 23వ తేదీన మధ్యాహ్నం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, గ్యారగుంట్ల పాలెంకు చెందిన శ్రీలత తీవ్రమైన జ్వరం, పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చింది. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది సమ్మె చేస్తున్నారనే విషయం తెలుసుకుని, మరుసటి రోజు శనివారం డెలివరీ కోసం శ్రీలత ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే ప్రయత్నం చేసింది. తామే డెలివరీ చేస్తామంటూ వైద్యురాలు, వైద్య సిబ్బంది శ్రీలతను ఆసుపత్రిలోకి తీసుకువెళ్లారు. స్కానింగ్ చేసి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని చెప్పిన వైద్యులు ఆపరేషన్ చేశారు.అయితే ఏం జరిగిందో తెలియదు కానీ ఆపరేషన్ చేసే సమయానికి శిశువ మృతి చెందింది. అయితే, డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమ బాబు చనిపోయారంటూ తల్లిదండ్రులు నాగ రాజు, శ్రీలత ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. వైద్యురాలు కోపంతో ఆపరేషన్ చేశారని, తాము భయపడినట్టే ఆపరేషన్ చేసి శిశువును చంపారని బాధితులు ఆరోపిస్తున్నారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో శిశువుకు పోస్టుమార్టం చేసి తల్లిదండ్రులకు అప్పగించారు.

# అర్హులైన వారికి నివేశ స్థలాలు అందేలా కృషి చేస్తా

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**
**- మీ సేవకుడిగా మీ బాధ్యత తీసుకుంటా-మీ సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తాను..**
**- జర్నలిజానికి అసలైన పునాదులు గ్రామీణ విలేఖరులే..**
**- జర్నలిస్టుల మొహం చూడని వ్యవస్థ గత ప్రభుత్వాలది..**
**- జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్య సంస్థలో ఉచిత విద్యను అందించాలి..**
**- ఈ ప్రభుత్వ మీద ఎన్నో ఆశలతో ఉన్నాం..**
**- టీయూడబ్ల్యూజే, ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ ఆలీ..**



వేములవాడ : నిజాలను నిర్భయంగా రాస్తూ పొరపాట్లు జరగకుండా చూసుకుని శక్తి జర్నలిజానికి అందులో పనిచేసే జర్నలిస్టులకు ఉంది, అర్హులైన వారికి నివేష స్థలాలు అందే విధంగా కృషి చేస్తానని వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.దేశంలోనే ఎంతో చరిత్ర కలిగిన సంఘం గా గుర్తింపు పొంది, గత 65 ఏండ్లుగా జర్నలిస్టుల సంక్షేమం, భద్రతను భుజాన మోస్తున్న ఏకైక సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సంఘం జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాజన్న సిరిసిల్ల జిల్లా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విరహత్ అలీ హాజరై మాట్లాడారు సంఘంపై రోజురోజుకు ఎంతో గౌరవం, నమ్మకం పెరుగుతుందని, ఆనాడు 30 మందితో మొదలైన సంఘంలో నేడు 15 వేల మంది సభ్యులు ఉన్నారని గుర్తు చేశారు. ఎలాంటి జీతభత్యాలు గాని, కడుపునిండా తిండి గాని, కంటి నిండా నిద్ర గాని లేకుండా పనిచేసేది కేవలం విలేకరులేనని, అలాంటి వారి సమస్యల పరిష్కారానికి తమ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. గత పాలకుల వైఖరితో 10ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన జర్నలిస్టులు, ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఉన్నారని, ఈ ప్రభుత్వం జర్నలిస్టుల అన్ని సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకంతో ఉన్నామని, ముఖ్యంగా హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చారంటేనే జర్నలిస్టులకు మంచి రోజులు వచ్చినట్లుగా భావిస్తున్నామని అన్నారు.జర్నలిజానికి అసలైన పునాదులు గ్రామీణ విలేకరులే, గతంలో గ్రామీణ మండల విలేకరులకు ఉద్యోగ భద్రత లేదు కనీస గుర్తింపు కార్డులు ఇవ్వలేని పరిస్థితి ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన విలేకరులకు అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని, విలేకరులకు గుర్తింపుని ఇచ్చేది అక్రిడేషన్ కార్డు అని అన్నారు. తమేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదు కనీసం మనిషి జీవించడానికి కావలసినవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

# పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు

**- డ్రగ్స్ నియంత్రణకు మాస్టర్ ప్లాన్**
**- సభ్యులుగా చురుకైన విద్యార్థులు**
**- ఆదేశాలు జారీ చేసిన విద్యాశాఖ**



సిటీ: ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక నిఘా పెట్టింది. ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాల బారినపడి తమ భవిష్యత్‌ను బుగ్గిపాలు చేసుకుంటున్నట్టు గుర్తించింది. కాలేజీల నుంచి పాఠశాలలకు సైతం ఈ జాడ్యం పాకింది.

ఈ నేపథ్యంలో పాఠశాలల్లో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులను కాపాడేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖను సర్కార్ ఆదేశించింది. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో మాదకద్రవ్యాల వాడకంపై ప్రత్యేక నిఘా పెట్టి, విద్యార్థులను వాటికి దూరం చేయాలని సూచించింది. ఇందుకు 'ప్రహరీ క్లబ్'లు ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ గత నెల 12వ తేదీన జీవో 20 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలల్లో పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డీఈవో విజయకుమారి ఆదేశాలు జారీ చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 100కు పైగా స్కూళ్లలో ఈ క్లబ్‌ల ఏర్పాటు చేయనున్నారు.

కమిటీ ఏర్పాటు ఇలా..

జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసే ప్రహరీ క్లబ్‌లకు ఆయా పాఠశాల హెచ్ఎంలు అధ్యక్షులుగా ఉంటారు. ఉపాధ్యక్షుడిగా సీనియర్ పాఠశాల ఉపాధ్యాయుడు లేదా విద్యార్థులతో సాన్నిహిత్యం ఉన్న ఉపాధ్యాయుడిని నియమిస్తారు. ఈ కమిటీలో మొత్తం 16 మంది సభ్యులు ఉండగా.. ఆరు నుంచి పదో తరగతి వరకు తరగతికి ఇద్దరు చొప్పున చురుకైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సంఘం నుంచి ఒకరు, స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఒకరిని ఎన్నుకోనున్నారు. వీరంతా విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా శ్రద్ధ తీసుకుంటారు. ఈ కమిటీలు చురుకుగా పని చేసేందుకు పోలీసులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారం తీసుకుంటారు. క్లబ్‌ల నిర్వహణకు త్వరలో మరిన్ని మార్గదర్శకాలు విడుదల చేస్తామని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# అంతా పక్కా ప్లాన్ తో కూల్చివేతలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు హైడ్రా పేరు మారుమోగుతోంది. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో హైడ్రా గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీంతో అసలు హైడ్రా ఎలా పనిచేస్తుంది.. దీన్ని లీడ్ చేసే ఐపీఎస్ అఫీసర్ ఏవీ రంగనాథ్ ఏం చేస్తున్నారు.. హైడ్రా లీస్ట్‌లో ఇంకా ఎవరి అక్రమ కట్టడాలు ఉన్నాయనే చర్చ జరుగుతోందిహైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. హైదరాబాద్ నగరంలోని చింతల్ చెరువులో ఒకేరోజు 50 భవనాలను నేలమట్టం చేశారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో గండిపేట జలాశయం దగ్గర 20 భవనాలను కూల్చేశారు. కాటేదాన్‌లో ఒక చెరువులోని ఆక్రమణలను కూల్చేస్తుండగా.. స్థానిక ఎమ్మెల్యే అడ్డువచ్చారు. దీంతో ఆయన్ను అరెస్టు చేసి మరీ హైడ్రా బృందం తన పనిని పూర్తి చేసింది.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. ఓఆర్ఆర్ లోపలి భాగంలో ఉన్న మొత్తం ఆక్రమణల తొలగింపు, రక్షణకు హైడ్రాను ఏర్పాటు చేశారు. దీని కోసం బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించారు. హైడ్రా కోసం 3వేల మంది సిబ్బందిని నియమిస్తామని.. ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇటు సిబ్బంది.. అటు నిధులు ఉండటంతో.. హైడ్రా దూకుడుగా వెళ్తోంది.తెలంగాణలో ఎంతో మంది అధికారులు ఉన్నా.. హైడ్రాను లీడ్ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి.. ఏవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించారు. రంగనాథ్ కూడా ఆయన మార్క్ చూపిస్తున్నారు. రంగనాథ్ మొదట చెరువుల ఆక్రమణపై సమగ్ర అవగాహన కోసం.. రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ నుంచి శాటిలైట్ చిత్రాలను తెప్పించారు. ఆక్రమణల తీరును నిపుణులతో అంచనా వేయించి జాబితాను సిద్ధం చేశారు.హైడ్రా ఏర్పాటైన మొదటి వారం నుంచే కూల్చివేతలు ప్రారంభించారు. భారీ ఆక్రమణలను నేలమట్టం చేసేందుకు హైడ్రా శని, ఆదివారాలను వినియోగించుకుంటోంది. కూల్చివేతల సమాచారాన్ని బయటకు వెళ్లకుండా అత్యంత జాగ్రత్త పాటిస్తున్నారు. సమాచారం బయటకు లీక్ అయితే.. తాము అనుకున్న పని చేయలేకపోతామని.. ఇబ్బందులు ఎదురవుతాయని హైడ్రా జాగ్రత్తలు తీసుకుంటోంది.కూల్చివేతలపై సమాచారం ఎవరికీ తెలియకుండా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ జాగ్రత్త పడుతున్నారు. కూల్చివేతలకు సంబంధించిన సమాచారం లీకైతే.. బాధ్యులను సస్పెండ్ చేస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో హైడ్రా టీమ్ నోరు మెదపడానికి కూడా భయపడుతున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా.. హైడ్రా సిబ్బంది మఫ్టీలో వెళ్లి భవనాలు, కట్టడాలను పరిశీలించి.. అనంతరం రంగనాథ్‌తో చర్చించి ప్లాన్ అమలు చేస్తున్నారు. ముందు రోజు రాత్రే సిబ్బందిని, యంత్రాలను సిద్ధం చేసి... తెల్లారి ఉదయమే ఏ కట్టడం కూల్చాలో సమాచారం ఇస్తున్నారు. దీంతో సమాచారం లీక్ కావడం లేదు.గతంలో అక్రమ కట్టడాలు ఉంటే.. బల్దియా, హెచ్ఎండీఏ అధికారులు పాక్షికంగా కూల్చడం, స్లాబులకు రంధ్రాలు చేయడంతో సరిపుచ్చేవారు. బల్దియా పరిధిలో ఆక్రమణల తొలగింపు, ఇతరాల కోసం గత ప్రభుత్వ హయాంలో 500 మందితో ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఈవీడీఎంఏ)ని ఏర్పాటు చేశారు. దీని బాధ్యతలను ఐపీఎస్ అధికారికి అప్పగించారు. ఈ సంస్థ అక్రమాలకు ఆలవాలంగా మారిందన్న ఆరోపణలొచ్చాయి. ప్రస్తుతం ఈవీడీఎంఏను కూడా హైడ్రాలో విలీనం చేశారు. ఇప్పటి హైడ్రా మాత్రం మొత్తం భవనాలను నేలమట్టం చేస్తోంది.

# సుడాన్‌లో కుప్పకూలిన డ్యామ్.. 60 మంది మృతి



ఏడాదికిపైగా సైన్యం, పారామిలిటరీ దళాల మధ్య నెలకొన్న అంతర్యుద్ధంతో నలిగిపోతున్న నార్త్ ఆఫ్రికా దేశమైన సుడాన్ (%ాబఙుఅ%)లో తాజాగా ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.

కుండపోత వర్షాల కారణంగా ఆనకట్ట కూలిపోయింది . ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

గత కొన్ని రోజులుగా సుడాన్ వ్యాప్తంగా భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ వర్షాలకు వరదలు సంభవించాయి. ప్రధాన నదులు, డ్యామ్‌లు పూర్తిగా నీట మునిగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో పోర్ట్ సుడాన్‌లోని ఎర్ర సముద్రం నగరానికి మంచి నీటి సరఫరాకు ప్రధాన వనరుగా ఉన్న ఆర్బాత్ డ్యామ్ కూలిపోయింది. దీంతో ఆ వరదంతా సమీపంలోని గ్రామాల్లోకి పోటెత్తింది. ఈ వరదలకు అనేక ఇళ్లు ధ్వంసం కాగా.. వాహనాలు ఎక్కడికక్కడ కొట్టుకుపోయాయి. అనేక మంది వరద ప్రవాహానికి కొట్టుకుపోయారు. పలువురు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కొండ ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.

ఈ ఘటనలో సుమారు 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయి ఉంటారని స్థానిక మీడియా నివేదించింది.

# ప్రభుత్వ ,ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు

**- ఉన్నత స్థానాలకు ఎదగాలి..**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**
**- డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో వేములవాడ లో నిర్వహణ..**
**- జాబ్ మేళాకు 46 కంపెనీలు, తరలివచ్చిన యువతీ, యువకులు..**




వేములవాడ : యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ మెగా జాబ్ మేళా ఆదివారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన పలు ప్రైవేటు కంపెనీలు జాబ్ మేళాకు 46 వచ్చాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అక్కడ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు.

అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గురుకుల విద్యాలయాల్లో ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఇటీవల టీచర్ల నియామకానికి మెగా డీఎస్సీ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు రాత పరీక్ష నిర్వహించి, కీ కూడా విడుదల చేసిందని తెలిపారు. అలాగే గ్రూప్-4 ఉద్యోగాలకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొనసాగుతుందని, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా పూర్తి చేసి, మెయిన్స్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని వివరించారు. దాదాపు ఈ ఎనిమిది నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే అంశంపై పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటుగా ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు జాబ్ మేళాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత వివిధ అంశాల్లో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత, తల్లిదండ్రులు భాగస్వామ్యులు కావాలని కోరారు. జాబ్ మేళాలు ప్రతి ఆరు నుంచి ఎనిమిది నెలలకు ఒక్కసారి నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడికి పిలుపు

ఖమ్మం: ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆద్వర్యంలో ఈ నెల 27వ తారీకు ఖమ్మం కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్లలోనీ పివిరావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశాల్లో వారు పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తానని డిసెంబర్- 9 -2023 వరకు ఉన్న అప్పుల డేటాలో సగం మాత్రమే రైతులకు మాఫీ వర్తించిందని,రెండు లక్షల పై ఉన్నటువంటి రైతులు అప్పులు చెల్లిస్తే మాఫీ చేస్తానని చెప్పడంతో ఆంతర్యం ఏమిటన్నరు. అప్పులు తీసుకువచ్చి రెండు లక్షల పైనున్న అప్పులను చెల్లించిన మాఫీ కాకపోవటం రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఖరీఫ్ పంట పెట్టుబడి సమయంలో అప్పులు తెచ్చి బ్యాంక్ అప్పులు పెట్టి రుణమాఫీ రాక రైతులు పడే ఇబ్బంది ఈ ప్రభుత్వానికి అర్థం కావడం లేదని వారు ఆరోపించారు.మాఫీ కోసం పోరాటం చేస్తే రాజకీయాల కోసం అని భావించడం ప్రభుత్వ పెద్దలకు తగదని వారు తెలిపారు.ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షలు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 27 ఉదయం 10 గంటలకు జరిగే కలెక్టరేట్ ముట్టడి ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయటానికి రైతులు కదిలి తరలి రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పివి రావు గడల శ్రీనివాసరావు యాస వెంకటేశ్వర్లు చలమల వెంకటేశ్వర్లు తుప్పత అచ్చయ్య ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

# అధికారులపై చర్యలేంటీ....?

హైదరాబాద్: కూల్చడం ఈజీ.. నిర్మించడం కష్టం.. హైడ్రా పేరిట అక్రమ నిర్మాణాలు కూల్చడం సబబే కావొచ్చు.. అయితే అసలు ఈ అక్రమ కట్టడాలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ప్రభుత్వ ఆధీనంలో పనే చేసే యంత్రాంగాలే కదా? అంటే పర్మిషన్లు ఇచ్చేది ప్రభుత్వాలే.. కూల్చేది ప్రభుత్వాలేనా? మధ్యలో బలైపోయేది ఎవరు? అధికారుల దగ్గర నుంచి అనుమతులు తెచ్చుకున్న తర్వాతే కదా ఎవరైనా కట్టడాల నిర్మాణం ప్రారంభిస్తారు. మరి హైడ్రా కూల్చుతున్న నిర్మాణాలు అక్రమం అయినప్పుడు దానికి నాటి అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు? అక్రమ నిర్మాణాలకే అధికారులు పర్మిషన్స్ ఇస్తే వారిపై చర్యలేవి? అసలు ఆ ఊసే లేదేందుకు? సినీ సెలబ్రెటిల నుంచి బడా రియల్టర్ల వరకు ఏ ఒక్కరిని వదలడం లేదు హైడ్రా! హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ–హైడ్రా పేరిట అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది రేవంత్ సర్కార్. ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా.. ఆక్రమణల తొలగింపే ధ్యేయంగా హైడ్రా దూకుడు కనబరుస్తోంది. ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తోంది. ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను హైడ్రా ద్వారా తిరిగి స్వాధీనం చేసుకుంటోంది. అయితే ఇక్కడ గుమనించాల్సిన విషయం ఒకటి ఉంది. ఈ అక్రమకట్టడాలకు నాడు అనుమతులు ఇచ్చింది కూడా ప్రభుత్వాలే! ఒక ఇంటి నిర్మానం చేపట్టాలంటే దానికి ఎన్నో పర్మిషన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లో భవనం కట్టాలంటే జీహెచ్ఎంసీని ఆశ్రయించాల్సిందే! దానికి ఆన్‌లైన్ పోర్టల్ కూడా అందుబాటులో ఉంది. అప్లికేషన్ సబ్మిట్ చేసుకున్న తర్వాత అనేక డాక్యూమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. ఈ పత్రాలన్నీ వ్యాలిడ్‌గా ఉండాల్సిందే!డాక్యుమెంట్స్ అన్ని కరెక్ట్‌గా ఉన్నాయో లేదో అధికారులే చెక్ చేయాలి. ఆ తర్వాత టెక్నికల్ ఆఫీసర్ బిల్డింగ్ సైట్‌ను విజిట్ చేస్తారు. అప్పుడు అప్లికెంట్ సబ్మిట్ చేసిన డాక్యుమెంట్స్‌లో అన్ని నిజాలు ఉన్నాయో లేదో తెలుస్తుంది. ఆ తర్వాతే పర్మిషన్ ఇవ్వాలో లేదో అధికారులు ఓ నిర్ధారణకు వస్తారు. ఇదంతా బిల్డింగ్ నిర్మాణం కోసం అప్లై చేసిన ఏడు రోజుల్లో జరుగుతుందిఅన్ని కరెక్ట్‌గా ఉంటేనే అధికారులు పర్మిషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక ఇప్పుడు హైడ్రా కూల్చుతున్న నిర్మాణాలకు నాటి అధికారులే పర్మిషన్స్ ఇచ్చారన్న వాదన గట్టిగా వినిపిస్తోంది. వారిపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. పర్మిషన్ ఇచ్చిన తర్వాత చాలా డబ్బు ఖర్చు పెట్టి బిల్డింగ్‌లు కడతారు యజమానులు. ఇప్పుడు అక్రమ నిర్మాణమంటూ కూల్చుతే ఆ డబ్బంతా వృధా అయినట్టే కదా! మరి సదరు వ్యక్తికి నష్టపరిహారం ఎవరు ఇస్తారు? నాడు పర్మిషన్లు ఇచ్చిన ఆఫీసర్‌లు ఇస్తారా? లేదా ఇప్పుడు కూల్చుతున్న అధికారులు ఇస్తారా?టేబుల్ కింద చెయ్యి పెట్టే ఆఫీసర్లు ప్రభుత్వ కార్యలయాల్లో ఎక్కువగా కనిపిస్తారన్నది జగమెరిగిన సత్యమే. బిల్డింగ్ నిర్మాణం కోసం అప్లై చేసుకున్న యజమానికి పలుకుబడి ఉంటే ఎంత దూరానికైనా వెళ్తారు. ఆఫీసర్లను తమ చెప్పుచేతుల్లో పెట్టుకుంటారు. అయితే ప్రభుత్వం మారగానే అన్ని మారిపోతాయి. అక్రమాలు బయటపడతాయి. అయితే ఇలా బయటపడే అక్రమాలన్ని అధికార పార్టీకి ప్రత్యర్థిగా ఉన్న పార్టీలకు చెందిన వ్యక్తులవే ఉంటున్నయన్న వాదన ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ తీసుకొచ్చిన హైడ్రా గురించి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇవే ఆరోపణలు చేస్తున్నాయి.ఒక శాఖ అనుమతి ఇస్తే మరొక శాఖ కూల్చివేస్తుందా? రెండు ప్రభుత్వ శాఖలే కదా? మరి అనుమతిచ్చిన ప్రభుత్వ శాఖపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. సంబంధిత ఆఫీసర్లు ఎందుకు అనుమతిచ్చారు? అసలు బఫర్ జోన్‌లో భూముల అమ్మకానికి, కొనుగోళ్లకు, ఇళ్ల నిర్మాణానికి పర్మిషన్స్ ఎవరు ఇచ్చారో తేలాలి కదా. లేఔట్ వేసేందుకు పర్మిషన్ ఇచ్చిందెవరు ? బఫర్ జోన్లు, చెరువులు అని తెలిసి కూడా నిర్మాణాలకు పర్మిషన్లు ఎందుకు ఇచ్చినట్టు? ఇలా ఎన్నో ఎన్నెన్నో ప్రశ్నలు హైడ్రా ఎపిసోడ్‌లో ఓ వర్గం నుంచి వినిపిస్తున్నాయి!

# రంగనాథ్ కు జనం జేజేలు



హైదరాబాద్: ఏవీ రంగనాథ్.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల అక్రమార్కుల గుండెల్లో గుబులు రేపుతున్న పేరు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ కేంద్రంగా కబ్జాలకు పాల్పడి కట్టడాలు నిర్మించిన వారికి రంగనాథ్ పేరు వింటేనే చెమటలు పడుతున్నాయి. ఎప్పుడు తమ అక్రమ ఆస్తుల మీద పడి కూల్చేస్తాడోననే భయంతో వణికిపోతున్నారు. అనుమతి లేని, కబ్జా చేసిన స్థలం లేదా చెరువులను ఆక్రమించిన కట్టడం ఏదైనా సరే దానిని నేరుగా కూలగొట్టడమే హైడ్రా చేస్తున్న పని. కాగా హైడ్రా చీఫ్‌గా ఉన్న ఏవీ రంగనాథ్‌కు పవర్ ఫుల్ ఐపీఎస్‌గా పేరుండటంతో తలలు పట్టుకుంటున్నారు. గతంలో మార్కాపురం, కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతాల్లో నక్సల్స్‌ను అణిచివేయడంలో తమ స్పెషల్ మార్క్ చూపించారు రంగనాథ్. ఇప్పుడు రంగనాథ్ పవర్ తెలిసిన అక్రమార్కులు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో హైడ్రా ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుందని రేవంత్ సర్కార్ కూడా బలమైన నమ్మకంతో ఉంది. ఇంతకు రంగనాథ్ బ్యాక్ గ్రౌండ్, సర్వీస్ రికార్డ్స్ ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఆవుల వెంకట రంగనాథ్ 1996లో గ్రూప్–1లో టాప్ ర్యాంక్ సాధించి పోలీస్ బాస్ కావాలనే కతలో డీఎస్పీ ఆప్షన్ ఖరారు చేసుకున్నారు. అలా మొదటి పోస్టింగ్ లోనే 2000 సంవత్సరంలో గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ గా విధులు నిర్వర్తించారు. కొత్తగూడెం, మార్కపురంలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టి తనదైన ముద్ర వేయడం మొదలుపెట్టారు. విజయవాడలో పనిచేస్తున్న టైమ్ లో ఆయేషా హత్య కేసును చేధించి సంచలనం సృష్టించారు. ఖమ్మం ఎస్పీగా ఉన్నప్పుడు భూ కబ్జాలపై ఉక్కుపాదం మోపారు. ఆ తర్వాత ఖమ్మం నుంచి హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్.. హైదరాబాద్ లో పెను సంచలనాలు క్రియేట్ చేశారు. పలు ప్రాంతాల్లో సిగ్నల్స్ తీసేసి యూ టర్న్ లు ఏర్పాటు చేయించారు. మలక్ పేట్ రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు విస్తరణ చేపట్టారు. ఈ క్రమంలోనే నల్గొండలో బొడ్డుపల్లి శ్రీను మర్డర్ తర్వాత శాంతి భద్రతలు దెబ్బతినడంతో మళ్లీ నల్గొండకు వెళ్లి తన మార్క్ చూపించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమార్కులపై ఉక్కుపాదం మోపిన రంగనాథ్ కు పాలాభిషేకాలు చేశారు. కానీ ఆయన ఇదంతా తన బాధ్యతగా భావించి, పాలాభిషేకాలు వద్దని పిలుపునిచ్చారు. నర్సంపేటలోనూ వైఎస్ షర్మిల గొడవ తర్వాత కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన.. నల్గొండ టెన్త్ పేపర్ లీకేజీలో బండి సంజయ్ అరెస్ట్ తో సంచలనం క్రియేట్ చేశారు. గంజాయి స్మగ్లర్లకు కంటిమీద కునుకు లేకుండా చేసిన రంగనాథ్.. ఏవోబీలోనూ కీలకంగా వ్యవహరించారు. అయేషా, అమృత ప్రణయ్ కేసులోనూ రంగనాథ్ తన ప్రత్యేకత చాటుకున్నారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల టైమ్ లో ఎలక్షన్ కమిషన్ రంగనాథ్ ను హైదరాబాద్ బదిలీ చేయగా.. రేవంత్ సర్కార్ కొత్తగా క్రియేట్ చేసి హైడ్రాకు రంగనాథ్ ను చీఫ్ గా నియమించింది. ఏదైనా ఒక లక్ష్యం పెట్టుకుంటే అది సాధించేవరకూ చిత్త శుద్ధితో పనిచేయడం తన నైజంగా రంగనాథ్ చెబుతుంటారు. అదే ఆత్మవిశ్వాసంతో తాను గ్రూప్–1 ఆఫీసర్‌గా విజయం సాధించానని, ఏదైనా పనిని ఒక ప్రణాళిక ప్రకారమే చేస్తానని చెబుతున్నారు. కొత్తగూడెంలో 2003 వరకూ పనిచేసి ఆ తర్వాత వరంగల్ జిల్లా నర్సంపేట డీఎస్పీగా విధులు నిర్వర్తించారు. 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మావోయిస్టుల అడ్డా ప్రకాశం జిల్లా మార్కాపురంలో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలను స్థానిక అధికారిగా స్వాగతించారు. తర్వాత బలిమెల రిజర్వాయర్ వద్ద నక్సల్స్ చేతిలో గ్రేహౌండ్స్ బలగాలు చనిపోవడంతో రంగనాథ్‌కు ఆ ప్రాంతం బాధ్యతలు అప్పగించారు. గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ పునరుద్ధరించడంలో కీలకంగా వ్యవహరించిన రంగనాథ్ కు రాష్ట్రపతి గ్యాలంటరీ అవార్డు ఇచ్చింది ప్రభుత్వం. ఖమ్మం ఎస్పీగా పనిచేసి 2014 అక్కడినుంచి నల్లగొండకు బదిలీ అయిన ఆయన.. ఇప్పుడు హైడ్రా చీఫ్‌గా తన మార్క్ చూపిస్తున్నారు.అయితే గత ప్రభుత్వం తమకు మద్ధతుగా ఉన్న బడా బాబులు, వ్యాపారవేత్తలు, సినీనటుల అక్రమ కట్టడాలకు అడ్డు చెప్పకపోగా అడ్డగోలుగా పర్మిషన్స్ ఇచ్చిందని జనాలు వాపోతున్నారు. పార్టీఫండ్స్ కోసం కొంతమంది భూ కబ్జాలను చూసిచూడనట్లు వ్యవహరించడమే కాకుండా పేదల కట్టడాలను కూల్చి నీడ లేకుండా చేశారంటున్నారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ రేవంత్ సర్కార్ అలా చేయకుండా ముందుగా అవినీతిపరుల ఆటకట్టిస్తోందని, రంగనాథ్ లాంటి నిజాయితిగల ఆఫీసర్ ఉండటం స్వాగతించాల్సివిషయమంటూ రంగనాథ్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. రంగానాథ్ హీరో, జీహెచ్ఎంసీ జీరో అంటూ సోషల్ మీడియాలోనూ పోస్టులు పెడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఎన్ కన్వెన్షన్ పై ఫిర్యాదులు అందినప్పటికీ కూల్చివేతలకు బ్రేక్ పడింది. కానీ అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన హైడ్రా నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేసింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ కు సీఎం రేవంత్ ఫుల్ రైట్స్ ఇవ్వడంతో తనదైన ముద్ర వేసేందుకు రంగనాథ్ సిద్ధంగా ఉన్నారు. ఎంతటివారైనా సరే వెనక్కుతగ్గే ప్రసక్తే లేదని, సినీ ప్రముఖుల కట్టడాలను కూల్చే దిశగా దూసుకెళ్తున్న రంగనాథ్ కు జనం జేజేలు కొడుతున్నారు. రంగనాథ్ లిస్టులో మరింత మంది రాజకీయ, సినీ, వ్యాపారాలకు సంబంధించిన బడా బాబులున్నట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలకు కులగణన అడ్డు...?

నల్గొండ: గ్రామ పంచాయతీల పదవీ కాలం పూర్తై ఏడు నెలలు కావొస్తోంది. ఇప్పటికీ పంచాయతీల ఎన్నికలపై ఒక స్పష్టత రాలేదు. రాష్ట్రంలో కుల గణన జరిగాకే, కొత్త రిజర్వేషన్లు నిర్ణయించి ఎన్నికలు జరపాలన్న డిమాండ్ ఆయా కుల సంఘాల నుంచి ఉంది. మరో వైపు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే గ్రామీణ ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేయాలని, అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ లిస్టులు ఆధారంగా తుది డ్రాఫ్ట్ కు రూప కల్పన చేయాలని షెడ్యూలు సిద్ధం చేసింది. ఈ హడావుడి చూసి ఈ ఏడాది నవంబర్ లో, లేదంటే వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం ఊపందుకుంది. కానీ, స్థానిక సంస్థల ఎన్నికలు ( గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ లు, జిల్లా పరిషత్ లు) జరపాలంటే కులగణన ప్రధాన అడ్డంకింగా నిలుస్తోందన్నఅభిప్రాయం వ్యక్తం అవుతోంది.తెలంగాణ శాసనసభకు గత ఏడాది జరిగిన ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించింది. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు తాము అధికారంలోకి వచ్చాక కులగణన చేపడతామని ప్రకటించింది. ఆ తర్వాత స్థానిక రిజర్వేషన్లను సవరించి ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంది. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కులగణనకు అనుకూలంగానే హామీలు ఇచ్చింది. జాతీయ కాంగ్రెస్ విధాన నిర్ణయంలో భాగంగానే తెలంగాణ పీసీసీ కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో కులగణన అంశాన్ని చేర్చింది. ఇటీవల సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ' కుల గణన పూర్తి చేశాకే స్థానిక సంస్థలు నిర్వహిస్తాం..' అని పేర్కొన్నారు. మరో వైపు రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య ' సమగ్ర కులగణన చేపట్టాలి. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి. స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలి..' అని కొద్ది రోజుల కిందట కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల పదవీకాలం పూర్తయ్యి ఏడు నెలలు కావొస్తోంది. 2019 జనవరిలో పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది జనవరి 31వ తేదీతో పంచాయతీల పదవీ కాలం పూర్తయ్యింది. నాటి నుంచి పంచాయతీల పాలన స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి వెళ్లింది. మరో వైపు రెండు నెలల కిందటే జిల్లా పరిషత్, మండల పరిషత్ ల పదవీకాలం పూర్తయ్యింది. పంచాయతీ ఎన్నికల తర్వాత మండల పరిషత్ లు, జిల్లా పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.రాష్ట్ర వ్యాప్తంగా 12,993 గ్రామ పంచాయతీలు, 32 జిల్లా పరిషత్ లు, 540 మండల పరిషత్ లు వీటి పరిధిలో వార్డు సభ్యులు, మండల ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ) సభ్యులు పోస్టులకు ఎన్నికలు జరగాలి. ఇంకో వైపు వచ్చే ఏడాది జనవరిలో పట్టణ స్థానిక సంస్థలైన నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పదవీ కాలం కూడా పూర్తి కావొస్తోంది. రాష్ట్రంలో 147 నగర పంచాయతీలు, 129 మున్సిపాలిటీలు, 17 కార్పొరేషన్లు ఉన్నాయి. దీంతో మొత్తంగా అటు గ్రామీణ, ఇటు పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ తన హామీని నిలబెట్టుకుని కులగణన త్వరగా పూర్తి చేస్తుందా? అన్న అంశంపై చర్చ జరుగుతోంది.ప్రతీ పదేండ్లకు ఓ మారు జరిగే జనాభా లెక్కలు దేశంలో ఈ సారి జరగలేదు. 2011 తర్వాత 2021 లో జనాభా లెక్కింపు జరగాల్సి ఉన్నా ఇప్పటికీ మొదలు కాలేదు. సరైన సమయంలో జనాభా లెక్కలను పూర్తి చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఢిల్లీలో మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు రాష్ట్రంలో చేపట్టాల్సి ఉన్న కులగణనను మరి ఏ ప్రాతిపదికన చేస్తారన్న అంశంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వాస్తవానికి కొన్ని రాజకీయ పార్టీలు, దేశంలోని కొన్ని రాష్ట్రాలు కుల గణనకు వ్యతిరేకంగా ఉన్నాయి. కులాల వారీగా జనాభా లెక్కలు తీయాలంటే ఇప్పటికిప్పుడు చేతిలో ఉన్న సమాచారం 2011 లెక్కలే. జనాభా లెక్కలు జరిగి ఇప్పటికే పదమూడేళ్లు గడిచిపోయింది.కొత్త జనాభా లెక్కలు తీయాల్సిన ఉన్న నేపథ్యంలో, 2011 జనాభా లెక్కల జాబితాతో సంబంధం లేకుండా కొత్తగా జనాభాను ముఖ్యంగా కులాల వారీగా ప్రభుత్వం చేపడుతుందా అన్న చర్చ కూడా జరుగుతోంది.

జనాభా లెక్కల కోసం అటు కేంద్రం తన బడ్జెట్ లో కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కులగణన కోసం బడ్జెట్ లో చేసిన కేటాయింపులు గానీ సంతృప్తికరంగా లేవన్న విమర్శ ఉంది. ఈ నేపథ్యంలో.. రాష్ట్రంలో కుల గణన ఎప్పుడు మొదలవు తుంది..? ఎన్నటికి పూర్తవుతుంది..? స్థానిక సంస్థలకు ఎప్పటికి ఎన్నికలు నిర్వహిస్తారు అన్న ప్రశ్నలకు జవాబులు దొరకాల్సి ఉంది.

# తాండూర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బాలకృష్ణుని వేషాదరణలతో చిన్నారుల సందడి

తాండూర్: తాండూర్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు చిన్నారులకు వారి వారి తల్లిదండ్రులు బాలకృష్ణుని వేషధారణలతో అలంకరింపజేసి వేడుకలను జరుపుకున్నారు. అందుకోసం ముందుగానే కృష్ణుని వేషాధారణకు అవసరమైన రెడీమేడ్ అలంకరణ వస్తువులను కొనుగోలు చేసి పెట్టుకున్నారు. ఇక కృష్ణాష్టమి పర్వదినం రావడంతో వారి పిల్లలకు కృష్ణుని వేషాలు వేసుకున్నారు. అనంతరం వారి పిల్లలను చూస్తూ తల్లిదండ్రులు మంత్రముగ్ధులవడం కనిపించింది. అయితే శ్రావణమాసంలో వచ్చే కృష్ణాష్టమి పండగకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా కృష్ణాష్టమి పండగ రోజు చాలా ప్రాంతాలలో ఉట్లు ఏర్పాటు చేసి వాటిని కొడుతుంటారు. అసలు కృష్ణాష్టమికి ఉట్లు ఎందుకు కొడతారో చాలా మందికి తెలియదు. ఇదో ధర్మసందేహంగా ఉంటుంది. సాధారణంగా శ్రీకృష్ణుడు చిన్నతనంలో ఉండగా పలువురి ఇళ్లలోకి ప్రవేశించి పాలు, పెరుగును దొంగతనం చేసేవాడు. అయితే ఆ రోజుల్లో బుల్లి కృష్ణుడి ఆగడాల నుంచి తప్పించుకోవడానికి చాలా మంది తమ పాలు, పెరుగు ఉట్టిలో పెట్టి అందకుండా పైన కట్టేవాళు అయితే కృష్ణుడు చాలా చిలిపిగా తన స్నేహితులను ఒంగోబెట్టి వాళ్లపైకి ఎక్కి ఉట్టిలోని పాలు, పెరుగును దొంగతనం చేసి తినేవాడు. ఆనాటి కృష్ణుడి గురించి పలువురికి చాటిచెప్పేందుకు, ముఖ్యంగా ఇప్పటి బాలలకు కృష్ణుడి అల్లరి గురించి తెలియజేసేందుకు కృష్ణుడి జన్మదినమైన రోజు ఉట్లు ఏర్పాటు చేసి వాటిని పగలకొట్టి సంతోషిస్తుంటారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. ఏది ఏమైనా ఈ తరహా సంప్రదాయ పండుగలను నేటి 5 జి కాలంలో కూడా తూచా తప్పకుండా పాటించడం గొప్ప పరిణామం అని ఆధ్యాత్మికవేత్తలు ప్రశంసిస్తున్నారు. ఇలా చేయడం వల్ల రాబోయే తరానికి మన గత ఆధ్యాత్మికథ చరిత్రను కళ్ళకు కట్టినట్టు అర్థం చేపించిన వాళ్ళం అవుతామని పండితులు స్పష్టం చేస్తున్నారు.

## ఉద్యమకారులందరికి ఇంటి స్థలం కేటాయించాలి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులందరికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 250గజాల ఇంటిస్థలాన్ని కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు ఓయూ ఆర్ట్స్ కాలేజి సెమినార్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఓయూ, టీఎస్ జేఏసీ చైర్మన్ భట్టు శ్రీహరినాయక్ మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సముచితస్థానం కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులకు రాష్ట్రప్రభుత్వం త్వరలో భర్తీచేయబోయే నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల సాధనకై త్వరలో ముఖ్యమంత్రిరేవంత్రెడ్డిని కలిసి వివరిస్తామన్నారు.

## గండిపేట చెరువుపై అవగాహనా కార్యక్రమం

**అక్రమాలు తొలగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

రంగారెడ్డి: గండిపేట వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైడ్రా మద్దతుగా గండిపేట చెరువు పై అవగాహన సదస్సు నిర్వహించారు. చెరువు చుట్టూ ఏర్పడిన అక్రమాలను తొలగించేందుకు, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ తో పాటువిద్యార్థులు కూడా పాల్గొన్నారు. గత పది సంవత్సరాల క్రితంహిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ చుట్టుపక్కప్రాంతంలోచాలా భూములు ఉండేటివి. ఇప్పుడు చుట్టుపక్కల ప్రాంతాల్లో భూమిని కబ్జా చేసి బహుళ అంతస్తు భవనాలు నిర్మించారు. దీన్నివల్లా నీటి కాలుష్యం గాలి కాలుష్యంఏర్పడుతుంది అన్నారు. భూమి కబ్జాకు గురైప్రమాదం నికిఉంది అన్నరు. భవిష్యత్ తరాల పిల్లల కోసం ఆలోచన చేసిపర్యావరణాన్ని కాపాడం కోసంఈప్రభుత్వం హైడ్రా ఆపరేషన్ఎంతో అద్భుతంగా ఉంది అని అన్నారు. గతం ప్రభుత్వం హయాంలో రాజకీయ నాయకులు అండదండలతో ఎంతోమంది ప్రజాప్రతినిధుల ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, గండిపేట ప్రాంతంలో అనేక అక్రమ నిర్మాణాలు వెలిసాయి. హైడ్రా పేరు చెప్తేనే ఇప్పుడు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇప్పుడు హైడ్రా ఆపరేషనుప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు ఎంతో కృతజ్ఞతలు తెలిపారు. కొన్నివేల ఎకరాలతొలగించడంతోపాటు,ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరిసారాల్లో, పర్యావరణాన్ని రక్షించడం కోసం ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## హైడ్రో ఏర్పాటును స్వాగతించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే

హైదరాబాద్: హైడ్రా పని తీరు పై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రెస్ మీట్ నిర్వహించారు. చెరువుల పరిరక్షణకు హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. చెరువుల సంరక్షణకు నాళాల ఆక్రమణలు కూడా తొలగించి, చెరువులను అభివృద్ధి చేయాలి. కూకట్పల్లి లో ఓ చెరువులో ఉన్న శ్మశాన వాటికకు, 40 సంవత్సరాలుగా ఉన్న ఆలయానికి నోటీసులు ఇవ్వటం శోచనీయమి అన్నారు. చెరువుల ఆక్రమణలు తెలియక., అన్ని అనుమతులున్నాయని ఇళ్ళను కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం ఏ పరిష్కారం చూపిస్తుంది కూకట్పల్లి మైసమ్మ చెరువులో ఉన్న రాజీవ్ గాంధీ నగర్ లో పట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది.. అక్కడ హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుంది. చెరువుల ఆక్రమణలు తెలియక కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి వారికి ప్రభుత్వం ఏ విధంగా న్యాయం చేస్తారు?? చెరువుల పరిరక్షణకు ఓ నోడల్ ఆఫీసర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కమిటీలు ఏర్పాటు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నలుమాచు ప్రభాకర్



**–మంథనిలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ**

**–అధిక సంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు**

మంథని: పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా మంథని పట్టణానికి చెందిన నలుమాచు ప్రభాకర్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మంథని పట్టణంలో నలుమాచు ప్రభాకర్ ఆర్యవైశ్య సంఘం నాయకులతో, తన అనుచర గణంతో కలసి డీజే చప్పుల్ల మధ్య పురవీధుల గుండా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ ను పలువురు ఘనంగా సన్మానించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నలుమాచు ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రావికంటి సతీష్, ఓల్లాల సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్ గుప్తా, ఇల్లెందుల కిషోర్ కుమార్, ఓల్లాల వెంకటేశ్వర్లు, కొమురవెల్లి విజయభాస్కర్, బజ్జూరి ప్రవీణ్, ఓల్లాల నాగరాజు,అనంతుల సాయి, చైత్ర నరేష్, రాచర్ల నాగభూషణం, దొంతుల ఓంప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, ఆకుల కిరణ్, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డేటింగ్ యాప్ తో దోచేస్తున్నారు...

హైదరాబాద్: ఆదాయం సంపాదించుకునేందుకు రెస్టారెంట్లు కొత్త తరహా మోసానికి పాల్పడుతున్నాయి. డేటింగ్ యాప్‌లను ఉపయోగించి తమ రెస్టారెంట్లకు డిమాండ్ పెంచుకుంటున్నాయి. కొంతమంది రెస్టారెంట్ నిర్వాహకులు యువతుల అందాన్ని పెట్టుబడిగా పెట్టి రాబడి పొందడానికి పాపులర్ డేటింగ్ యాప్‌లు టిండర్ , బంబుల్, హింగే, ఓకే క్యూపిడ్ లను ఉపయోగిస్తున్నారు. యువతులు డేటింగ్ యాప్‌లలో యువకులు, బిజినెస్ మ్యాన్‌లతో పరిచయాలు పెంచుకుంటారు. యాప్ ద్వారా వారితో చాలా క్లోజ్‌గా మూవ్ అవుతుంటారు. ఎప్పుడైతే మగవారు కలవాలని అడుగుతారో ఇదే అదనుగా వారిని డేటింగ్ కోసం రెస్టారెంట్‌కు తీసుకెళతారు. యువతులుల ముందుగానే ఒప్పందం చేసుకున్న రెస్టారెంట్‌కు వారిని డిన్నర్ డేట్‌కు పిలుస్తారు. ఇదంతా ఊహించని సదరు వ్యక్తులు ఉత్సాహంగా రెడీ అయి వారి వెంట వెళతారు. రెస్టారెంట్‌కు తీసుకెళ్లి వారితో ఖరీదైన మద్యం, విందు, ఇతర ఐటమ్స్ ఆర్డర్ చేస్తారు. కాసేపయ్యాక ఫోన్ వస్తున్నట్టు, వాష్‌రూమ్ పేరుతో అక్కడ్నుంచి మెల్లిగా జారుకుంటారు. ఎంతసేపు చూసినా తిరిగిరారు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ చేసి ఉంటుంది. ఏమైందా అని ఆలోచించేలోపు బిల్లు కట్టమని రెస్టారెంట్ సిబ్బంది వస్తారు. ఆర్డర్ క్యాన్సిల్ చేయమన్నా ఒప్పుకోరు. బిల్లు చూస్తే తడిసి మోపెడై ఉంటుంది. బిల్లు కట్టకపోతే బౌన్సర్లను పురమాయించి వారిపై దాడి చేయిస్తారు. వారిని రెస్టారెంట్‌కు తీసుకొచ్చినందుకు గాను వారికి బిల్లులో కొంచెం వాటా ఇస్తారు నిర్వాహకులుకొన్ని సందర్భాల్లో డేటింగ్ కోసం వచ్చిన యువతులు ఖరీదైన మద్యం, ఫుడ్ ఆర్డర్ చేసి వారు కూడా మందుతాగి దర్జాగా వెళ్లిపోతుంటారు. డేటింగ్ కోసం వచ్చిన ఆ యువతులు రెస్టారెంట్లోనే ఖరీదైన మద్యం, ఫుడ్ తప్ప తక్కువ ధరలో ఉన్నవాటి వంక కనీసం కన్నెత్తి కూడా చూడరు. ఇక తప్పదనుకుని వచ్చినవారు పే చేసి వెళ్లిపోతుంటారు. ఒక్క గంటా రెండు గంటల్లోనే వారిచేత రూ. 60 వేల నుంచి రూ. లక్ష వరకు బిల్లు కట్టించిపోతుంటారు. డేటింగ్ యాప్‌లతో రెస్టారెంట్లకు పాల్పడుతున్న ఘటనలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ జరుగుతున్నాయి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్‌లలో ఈ తరహా ఘటనలు నిత్యం జరుగుతున్నాయని బాధితులు చెప్పుకుంటూ బాధపడుతున్నారు. తామంతా డేటింగ్ యాప్‌ల ద్వారానే ఈ తరహా మోసాలకు గురైనట్టు చెబుతున్నారు. దీంతో ప్రతి నగరంలోనూ కొత్తగా పరిచమయమైన యువతులతో కొన్ని రెస్టారెంట్లకు వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోతున్న పరిస్థితి నెలకొంది. తాజాగా ఇలాంటి ఘటనలే కొన్ని ముంబై నగరంలో వెలుగులోకి వచ్చాయి. దీపికా నారాయణ్ భరద్వాజ్ అనే మహిళ ఈ తరహా మోసాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. డేటింగ్ యాప్ సాయంతో ముంబై నగరంలోని గాడ్ ఫాదర్ క్లబ్ ఇలాంటి మోసాలకు పాల్పడుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ మోసాలకు సంబంధించి బిల్లులు రూ. 23 వేల నుంచి రూ. 61 వేలు తన ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు.

సదరు రెస్టారెంట్ నిర్వాహకులు బిల్లులు కట్టడానికి నిరాకరించిన వారిపై బౌన్సర్లతో దాడులు చేయించిన ఘటనలు కూడా ఉన్నాయని పేర్కొనడం విశేషం.ఆర్డర్ చేసిన ఐటమ్స్‌ను క్యాన్సిల్ చేసే అవకాశం కూడా ఉండదని చెబుతున్నారు. ఒకసారి రెస్టారెంట్‌లో అడుగుపెట్టిన తర్వాత మోసపోకుండా వెళ్లడం అసాధ్యమే.. ఇటీవలే దేశ రాజధాని ఢిల్లీలో సివిల్స్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న ఒక వ్యక్తి ఇదే తరహా మోసానికి గురై రూ. 1.20 వేలతో జేబు ఖాళీ చేసుకున్నట్టు వార్తలొచ్చాయి. ఇదే తరహా ఘటనలు ఇటీవలే హైదరాబాద్‌లోనే వెలుగుచూశాయి.

# దోమల నివారణకు ఐరన్ డ్రోన్

ముంబై: పెరిగిపోతున్న దోమలను తగ్గించేందుకు ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద మహీంద్రా ఒక పరిష్కారాన్ని నెటిజన్లకు సూచించారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఆయన.. ఒక ప్రత్యేకమైన పరికరాన్ని సామాజిక మాధ్యమాలలో షేర్ చేశారు.. ఆ వీడియో లో ఉన్న పరికరం ఒక్కసారిగా విస్తృతమైన వ్యాప్తిలోకి చేరింది.. ఆనంద్ మహీంద్రా పోస్ట్ చేసిన ఆ వీడియోలో.. ఓ పరికరం చిన్న సైజు లేజర్ ఆధారిత క్యానన్ లాగా కనిపిస్తోంది. దీనిని చైనా దేశానికి చెందిన ఒక ఇంజనీర్ అభివృద్ధి చేశాడు. దీనిని ఆనంద్ మహీంద్రా తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. " నేను దీనిని కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా. ఈ పరికరం మీ ఇంటికి ఐరన్ డోమ్ లాగా పనిచేస్తుంది. దోమలను నియంత్రిస్తుంది. దానివల్ల డెంగీ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు దరిచేరవని" ఆనంద్ రాసుకొచ్చారు.ఆనంద్ మహీంద్రా పోస్ట్ చేసిన పరికరం లో లేజర్ ఆధారిత క్యానన్ ఉంది. ఇది రాడార్ వ్యవస్థ ద్వారా పనిచేస్తుంది. దాని చుట్టూ ఉన్న దోమలను వేగంగా పసిగడుతుంది. ఆ తర్వాత లేజర్ పాయింట్ దోమలను సమూలంగా నాశనం చేస్తుంది. చైనా దేశానికి చెందిన ఆ వ్యక్తి తన ఎలక్ట్రిక్ కారులోని రాడార్ ను తనకు అనుకూలంగా మార్చుకొని.. ఈ మిషన్ తయారు చేశారు. ఇది దోమలను చంపడంతో పాటు.. ఇతర కీటకాలను కూడా నాశనం చేస్తుంది. దోమలను చంపే క్రమంలో ఎటువంటి రసాయనాలు విడుదల కావు. సాధారణంగా వాడే మస్కిటో కాయిల్స్ వివిధ రకాల వాయువులను విడుదల చేస్తాయి. అవి శ్వాస కోశ సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇబ్బంది కలగజేస్తాయి. ఇదే విషయం పలు పరిశోధనల్లో తేలింది. అయితే ఇన్నాళ్లకు ఎటువంటి విషయ వాయువులు లేకుండా.. ఎటువంటి రీఫిల్స్ వాడకుండా దోమలను నివారించే క్యానన్ ను తయారు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఎందుకంటే దోమలు అనేవి ప్రభుత్వాలకు పెద్ద సమస్యగా మారాయి. ముంబై అని మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రస్తుతం జ్వరాలు తీవ్రస్థాయిలో విజృంభిస్తున్నాయి. డెంగీ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నాయి. పారిశుద్ధ్యలేమి, వర్షాలు కురవడం, మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.

ఇదే సమయంలో రకరకాల వ్యాధులకు కారణమవుతున్నాయి. దోమలను నియంత్రించేందుకు చైనా దేశానికి చెందిన వ్యక్తి ఈ పరికరాన్ని కనిపెట్టడంతో ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలైంది.. ఒకవేళ ఈ ప్రయోగం మరిన్ని దశలు దాటుకుని అభివృద్ధి చెందితే దోమల నివారణ దాదాపుగా సాధ్యమైనట్టే.

# బీసీ నేతకే పీసీసీ పీఠం...

హైదరాబాద్: తెలంగాణ పీసీసీ పీఠం ఎవరికి దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది. చాలా రోజులుగా ఈ స్థానాన్ని భర్తీ చేస్తారనే వార్తలు వచ్చినప్పటికీ?ఖరారు కాలేదు. ఇటీవలే ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి? పార్టీలోని కీలక నేతలతో చర్చలు జరిపారు. పీసీసీ పదవితో పాటు కేబినెట్ విస్తరణ, రుణమాఫీ వంటి పలు కీలక అంశాలపై చర్చించారు.పీసీసీ అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇవ్వాలనే దానిపై పార్టీ అధినాయకత్వం లోతుగా కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రుల అభిప్రాయాలను కూడా అధినాయకత్వం సేకరించింది. అయితే ఈసారి బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకే ఈ పదవిని ఖరారు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ రెండు మూడు రోజుల్లోనే ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడే అవకాశం ఉందని హస్తం పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. పీసీసీ అధ్యక్ష పదవి కోసం బీసీ సామాజికవర్గం నుంచి ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా ఉన్నారు. మరోవైపు మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పీసీసీ ఛైర్ పై ఆశలు పెట్టుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి మధుయాష్కీ గౌడ్ పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే? ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించే అవకాశం దక్కేది. కానీ ఓడిపోవటంతో పార్టీలో కీలక పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే పీసీసీ పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు.ఈ పదవి కోసం ఎస్టీ సామాజికవర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్, ఎస్సీ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్, సంపత్ కుమార్ పేర్లు కూడా ప్రతిపాదనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఈసారి బీసీ నేతకే పీసీసీ కట్టబెట్టేందుకు అధినాయ కత్వం మొగ్గుచూపుతున్నట్లు లీకులు వస్తున్నాయి. మరోవైపు కేబినెట్ విస్తరణ కూడా జరిగే అవకాశం ఉంది. సామాజికకూర్పును దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గ విస్తరణతో పాటు పీసీసీ చీఫ్ పదవులను భర్తీ చేయాలని పార్టీ అధినాయకత్వం భావిస్తోంది.మరోవైపు మంత్రివర్గం లో చోటు కోసం చాలా మంది ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు స్థానాలు మాత్రమే ఖాళీ ఉండగా? వీటి కోసం చాలా మంది నేతలు రేసులో ఉన్నారు. ఆయా జిల్లాల్లో కూడా సమీకరణాలు మారి పోతున్నాయి. దీంతో కేబినెట్ లో ఎవరికి చోటు దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది. ప్రస్తుత మంత్రివర్గం లో రెడ్డి సామాజిక వర్గం నుంచి నలుగురు మంత్రులు ఉన్నారు. బీసీ, ఎస్సీ సామాజికవర్గాల నుంచి ఇద్దరు ఉండగా ఎస్టీ, కమ్మ, వెలమ సామాజికవర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. అయితే విస్తరణలో కూడా సామాజిక సమీకరణాలు కీలకంగా ఉంటాయని తెలుస్తోంది.ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఎవరూ లేరు. ఈ జిల్లా నుంచి సీనియర్ నేత సుదర్శన్ రెడ్డికి అవకాశం దక్కొచ్చని తెలుస్తోంది. ఇక కేబినెట్ లో చోటు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా బీర్ల ఐలయ్య పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జి. వివేక్, ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో చూస్తే ప్రేమ్ సాగర్ రావు పేరు ఖరారు కావొచ్చనివార్తలు వినిపిస్తున్నాయి.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యేతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేతలు కావటంతో. వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కవచ్చన్న టాక్ కూడావినిపిస్తోంది. మొత్తం ఆరు ఖాళీలు ఉండగా? ప్రస్తుతం జరిగే విస్తరణలో నాలుగు బెర్తులను ఖరారు చేయనున్నట్లు సమాచారం.మరో రెండు పెండింగ్ లో ఉంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ముందుగా పీసీసీ చీఫ్ ను ఖరారు చేసి.ఆ తర్వాత విస్తరణకు ముహూర్తం ఖరారు చేసే అవకాశం ఉంది..!

# ఖరీదైన వేడుకలకు కేరాఫ్ అడ్రస్

హైదరాబాద్: అక్కినేని నాగార్జున తన స్నేహితుడు, వ్యాపార భాగస్వామి నల్లా ప్రీతం రెడ్డితో కలిసి 14 సంవత్సరాల క్రితం ఎన్ -3 ఎంటర్ప్రైజెస్ పేరుతో ఎన్ కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. "మీ ఎలాంటి సందర్భమైనా.. మా వేదికలో జరుపుకోవచ్చని" అప్పట్లో దీనికి ట్యాగ్ లైన్ ఏర్పాటు చేశారు. అందువల్లే హైదరాబాద్ నగరంలో ఎఎలాంటి వేడుకలకైనా ఎన్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా మారింది. ఈ కన్వెన్షన్ సెంటర్లో నాలుగు ప్రధాన హాల్స్ ఉన్నాయి. 27 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 3,000 మంది కూర్చునే విధంగా ప్రధాన హాల్ నిర్మించారు. ఇందులో శ్రీమంతుల కుటుంబాల వివాహాలు, రిసెప్షన్లు, ఫ్యాషన్ పరేడ్లకు ఈ కన్వెన్షన్ సెంటర్ వేదికయింది. ఈ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభ ధర 5 లక్షలు గా ఉంది. వారి వారి స్తోమత ఆధారంగా వేడుకలను జరిపేవారు. అయితే అందుకు తగ్గట్టుగానే ఫీజు వసూలు చేసేవారు..ఐదువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో డైమండ్ హాల్ నిర్మించారు. ఇందులో 500 మంది దాకా కూర్చునే అవకాశం ఉంది. చిన్న చిన్న వేడుకలు ఇందులో జరిపేవారు. ఓపెన్ ఎయిర్ వెన్యూ పేరుతో 26, చదరపు అడుగుల విస్తీర్ణంలో మరో హాల్ కూడా నిర్మించారు. ఇవే కాకుండా అనెక్స్ అనే పేరుతో ఏడు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మరో హాల్ కూడా నిర్మించారు. హీరో నాగార్జునది కావడంతో చాలామంది ఈ కన్వెన్షన్ సెంటర్ లో వేడుకలు జరపడాన్ని తమ సామాజిక హోదాగా భావించేవారు. ఈ కన్వెన్షన్ సెంటర్ ఒకవేళ ఖాళీగా లేకపోతే వేడుకలను వాయిదా వేసుకున్న వారు కూడా ఉన్నారు. ఓ ప్రముఖ ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ తమ షో లను మొత్తం ఇందులోనే జరిపేది.. పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలు తమ వార్షిక వేడుకలను ఇక్కడే నిర్వహించుకునేవి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఇక్కడి 4 వేదికల్లో వేరువేరు పేరుతో పార్టీలు జరిగేవి. ఇలాంటి పార్టీలు జరుగుతాయి కాబట్టి ఎన్ కన్వెన్షన్ సెంటర్ కు ప్రత్యేకమైన పేరు ఉంది.. ఈనెల 26న ఈ నాలుగు హాల్స్ లో పెళ్లిళ్లు జరగాల్సి ఉంది.

కొంతమంది పార్టీలకు కూడా ఈ కన్వెన్షన్ సెంటర్ ను బుక్ చేసుకున్నారు. దీనిని నేలమట్టం చేయడంతో వారు ఇప్పుడు గందరగోళంలో పడ్డారునూతన సంవత్సర సందర్భంగా ఇక్కడ జరిపే వేడుకలు తారాస్థాయిలో ఉంటాయని సెలబ్రిటీ సర్కిల్లో ప్రచారం ఉంది. ఇక్కడ ఎలాంటి వేడుకలు జరిగినా పోలీసులు పట్టించుకోరనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అందుకే కొంతమంది సెలబ్రిటీలు తమ ప్రైవేట్ పార్టీలకు ఈ కన్వెన్షన్ సెంటర్ ను వేదికగా చేసుకునేవారు. ఫీజు ఎంత ఉన్నా కూడా చెల్లించేవారు. అందువల్లే ఎన్ కన్వెన్షన్ సెంటర్ సెలబ్రిటీ వర్గాలలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ఒకానొక సందర్భంలో ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను పడగొట్టేందుకు జెసిబిలు వచ్చాయి. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు గాని.. ఆ జె సి బి లు వెనక్కి వెళ్లిపోయాయి. తర్వాత ఎన్ని సంవత్సరాలకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని హైడ్రా ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను పడగొట్టింది.

# వాడ్రా కావాలంటున్న వరంగల్ వాసులు

వరంగల్: హైదరాబాద్ లో హైడ్రా ఏర్పాటు తరహాలో వరంగల్ లో చెరువుల రక్షణకు ప్రభుత్వం 'వాడ్రా' ఏర్పడబోతోందా అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అథారిటీ) ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలు, బఫర్ జోన్ లోని అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తుండగా, అదే తరహా వ్యవస్థను వరంగల్ లోనూ వరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అథారిటీ(వాడ్రా)ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతోంది.ఇదే విషయాన్ని రెండు రోజుల కిందట వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఓ సమావేశం సందర్భంగా స్పష్టం చేశారు. హైడ్రా మాదిరిగానే వరంగల్ లో వాడ్రా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కాగా ఇప్పటికే వరంగల్ చుట్టూరా ఉన్న గొలుసుకట్టు చెరువులు, కుంటలు చాలా వరకు ఆక్రమణకు గురి కాగా, తొందర్లోనే వాడ్రాను ఏర్పాటు చేసి, అక్రమ నిర్మాణాలను తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. హైదరాబాద్ లో ఏర్పాటైన హైడ్రాకు కమిషనర్ గా ఐజీ రంగనాథ్ ను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఆయన తనదైన శైలిలో దూసుకెళుతుండగా.. అదే తీరుగా వరంగల్ లో ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. వాడ్రా పర్యవేక్షణకు డీసీపీ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగిస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించగా.. తొందర్లోనే వాడ్రా కార్యరూపం దాల్చనుందనే విషయం స్పష్టం అవుతోంది.వరంగల్ లో ఉన్న పరిస్థితిని ఇప్పటికే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా.. పైనుంచి కూడా సానుకూల స్పందనే వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే వాడ్రా ఏర్పాటు విషయం వరంగల్ లో తీవ్ర ప్రచారం జరగగా.. సాధ్యమైనంత తొందర్లోనే వాడ్రాను ఏర్పాటు చేసి యాక్షన్ ప్లాన్ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఓరుగల్లు కేంద్రంగా పరిపాలన సాగించిన కాకతీయులు సాగు, తాగు నీటి అవసరాల కోసం అప్పట్లో నగరం చుట్టూరా గొలుసుకట్టు చెరువులను ఏర్పాటు చేశారు. మొత్తంగా 250కిపైగా చెరువులు, కుంటలు ఏర్పాటు చేయగా, అందులో దాదాపు 55 చెరువులు, కుంటలు కనుమరుగయ్యాయి.రోజురోజుకు భూములకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొంతమంది రియల్టర్లు, భూకబ్జాదారులు పొలిటికల్ లీడర్ల సపోర్ట్ తో ఎక్కడికక్కడ శిఖం భూములు, ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టారు. దీంతో చెరువుల గొలుసుకట్టు తెగిపోయి వర్షాలు పడినప్పుడల్లా వరద నీళ్లు కాలనీల్లోకి పరుగులు తీస్తున్నాయి. 2020 ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా నగరం సగం వరకు నీట మునగగా.. చెరువుల గొలుసుకట్టు తెగిపోవడం, నాలాల ఆక్రమణల పాపం వల్లే ముంపు సమస్య తలెత్తినట్లు అధికారులు కూడా నిర్ధారించారు.అనంతరం ఆక్రమణలు తొలగిస్తామని అప్పటి ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చి, హడావుడిగా ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ వేసి ఆ తరువాత లైట్ తీసుకున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో చెరువులు, కుంటలు ఇప్పటికీ ఆక్రమణకు గురవుతూనే ఉన్నాయి. వరంగల్ నగరంలోని చాలా చెరువుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్టీఎల్ పరిధిలోనే అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ప్రధానంగా భద్రకాళి చెరువు, కాజీపేట బంధం చెరువు, ములుగురోడ్డులోని కోట చెరువు, గోపాలపూర్ ఊర చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు, బెస్తం చెరువు, రంగ సముద్రం, భీమారం శ్యామల చెరువు, దేవన్నపేట బంధం చెరువు, కోమటిపల్లి గవ్వం చెరువు, హసన్ పర్తి చెన్నంగి చెరువు... ఇలా వరంగల్ ట్రై సిటీ పరిధిలోని చాలా చెరువుల శిఖం భూములు ఆక్రమణకు గురి కావడంతో పాటు వాటిలోనే పెద్ద పెద్ద బిల్డింగులు ఏర్పాటయ్యాయి. రెండు నెలల కిందట వరంగల్ మున్సిపల్ అధికారులు దాదాపు 376 మందికి నోటీసులు జారీ చేశారు. రెండు, మూడు చెరువుల్లో అక్రమ నిర్మాణాలు కూల్చి వేశారు. కానీ ఆ తరువాత పొలిటికల్ లీడర్ల ఎంట్రీతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ మళ్లీ వెనక్కి వెళ్లింది. హైదరాబాద్ లో హైడ్రా సత్తా చాటుతుండటంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుల రక్షణకు వాడ్రా ఏర్పాటు చేయాలని ఓరుగల్లు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు పర్యావరణ ప్రేమికులు, చెరువులు, కుంటల పరిరక్షణ సమితి సభ్యులు కూడా వాడ్రా ఏర్పాటు చేయాల్సిందిగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కొంతమంది తమ డిమాండ్లను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే 'వాడ్రా' ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో జనాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కాగా ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఓరుగల్లు చెరువులను రక్షించాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది. మరి వాడ్రా ఏర్పాటు విషయంలో సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# వాగులో చిక్కుకున్న వాహనం

నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామంలో వాగులో చిక్కుకున్న టాటా ఏసీ వాహనం బాల్కొండ కి చెందిన.నువ్వుల వ్యాపారి ఉదయం పూట ధర్మోరా పాలెం కి వెళ్లి వస్తుండగా ఒక్కసారిగా రాత్రి కురిసిన వర్షానికి చెక్ డ్యామ్ ప్రవాహం పెరిగింది.దింతో టాటా ఏసీ వాహనం అతని పని వారు వాగు నీటిలో చిక్కుకున్నారు.దీంతో ఇది గమనించిన స్థానికులు ముందుగా ట్రాక్టర్ సాయంతో బయటకు తీయడానికి ప్రయత్నం చేశారు అలా కుదరకపోవడంతో వెంటనే వాహనంలో ఉన్న ముగ్గురిని జేసీబీ సహాయం తో స్థానికులు కాపాడారు.

# హైడ్రా చుట్టూ రాజకీయం

హైదరాబాద్: హైడ్రా..తెలంగాణలో ఇప్పుడు ఎవరి నోట విన్నా దీని గురించే చర్చ జరుగుతోంది. ఇప్పటికే అనేక అక్రమ కట్టడాలు హైడ్రా కూల్చివేసినప్పటికీ.. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చిన తరువాత.. హైడ్రా సెంటర్ ఆఫ్ డిస్కషన్‌గా మారిపోయింది. హైడ్రా నెక్స్ట్ టార్గెట్ ఏంటి ? తరువాత ఎవరి కట్టడాలను హైడ్రా బుల్డోజర్లు కూల్చబోతున్నాయనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఎన్నో అక్రమణ నిర్మాణాలను హైడ్రా టార్గెట్ చేస్తున్నప్పటికీ.. లిస్ట్‌లో నెక్స్ట్ ఎవరున్నారే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అటు తెలంగాణ రాజకీయాలు కూడా ఇప్పుడు హైడ్రా చుట్టూ నడుస్తున్నాయి. కాగా హైడ్రా కూల్చివేతలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్ అయ్యారు. హైడ్రా పేరుతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారని విమర్శించారు. నాలుగు రోజుల హీరో అన్నట్లు రేవంత్ హైడ్రామా చేస్తున్నారని.. గతంలో అయ్యప్ప సొసైటీలో కూల్చివేతల విషయంలో ఇలాగే చేశారని గుర్తు చేశారు.అటు హైడ్రా కూల్చివేతలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ. కొన్ని ప్రభుత్వ భవనాలు ఎఫ్‌టీఎల్‌లో కట్టారని.. వాటిని కూడా కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్‌రోడ్ కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందన్నారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయం దగ్గర నీటికుంట ఉండేదని.. మరి దాని పరిస్థితేంటని నిలదీశారు.ఎవరి కామెంట్ ఎలా ఉన్నా.. చెరువులు కబ్జా చేసిన వారిని వదిలిపెట్టేది లేదని మరోసారి తేల్చేశారు సీఎం రేవంత్. ఎంత ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గేది లేదన్నారు. కబ్జాదారుల చెర నుంచి చెరువులు రక్షిస్తామన్నారు. చెరువులు కబ్జా చేసే వారి భరతం పడతామన్నారు. చెరువుల్లో శ్రీమంతులు ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని.. ఫాంహౌస్‌ల డ్రైనేజీ కాల్వలను గండిపేటలో కలిపారని ఆరోపించారు.ఇప్పటివరకు తాము కూల్చివేసిన నిర్మాణాలపై హైడ్రా ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. 18 ప్రాంతాల్లో ఇప్పటివరకు కూల్చివేతలు జరిపినట్లు తెలిపింది. 43.94 ఎకరాల ఆక్రమిత భూమి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్, ప్రో కబడ్డీ యజమాని అనుపమకు చెందిన భవనాన్ని కూల్చివేసినట్లు వివరించింది. కావేరి సీడ్స్ యజమాని భాస్కరరావు, మంథని భాజపా నేత సునీల్‌రెడ్డి, బహదూర్‌పురా ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా, నందగిరిహిల్స్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్ మద్దతుదారుడు, చింతల్‌లో బీఆర్ఎస్ నేత రత్నాకరం సాయిరాజు, కాంగ్రెస్ నేత పల్లంరాజు సోదరుడికి చెందిన నిర్మాణాల్ని కూల్చివేసినట్లు తెలిపింది. అయితే ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అన్నట్టు.. ఇక ముందు హైడ్రా ఎవరి ఆక్రమణలపై గురిపెడుతుందన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# అంతరిక్షంలోకి ఈగలు

బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. గగన్‌యాన్ పేరుతో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా 2025లో నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపించనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తి అయ్యింది. కాగా అంతరిక్షంలో మనుషులకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలను పరిశీలించేందుకు గాను ఇస్రో కీలక నిర్ణయం తీసుకుంది. వ్యోమగామలుతో పాటు ఈగలను కూడా అంతరిక్షంలోకి పంపేందు సిద్ధమైంది. డ్రోసోఫిలియో మెలనోగాస్కర్ అనే జాతికి చెందిన ఈగలను గగన్‌యాన్‌లో భాగం చేయనున్నారు. ఇందులో భాగంగా 10 ఆడ. 10 మగ ఈగలను అంతరిక్షంలోకి పంపించనున్నారు. ఇంతకీ ఈ ఈగలే ఎందుకు ఎంపిక చేసుకున్నట్లు. అసలు ఈగల ద్వారా పరిశోధకులు ఏం తెలుసుకోనున్నారు. లాంటి ఆసక్తికర విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..అంతరిక్షంలోకి ఈ జాతి ఈగలను పంపించేందుకు ప్రధాన కారణం వీటి విసర్జన వ్యవస్థ మానవుని విసర్జన వ్యవస్థతో దాదాపు 77శాతం పోలి ఉండడమే. అంతరిక్షంలో వ్యోమగాలు ఎక్కువగా ఘన రూపంలో ఉండే ఆహారాన్నే తీసుకుంటారు. అలాగే విటమిన్ డీ లభించకపోవడంతో వారు క్షీణత ఎక్కువగా ఉంటుంది. ఈ కారణాల వల్ల వారి శరీరం నుంచి కాల్షియం అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలు ఎక్కువవుతాయి.ఈ విషయాలపై లోతైన పరిశోధన చేపట్టేందుకే ఈగలను పంపిస్తున్నారు. ప్రయోగంలో భాగంగా ఈగలకు కూడా సోడియం, ఇథైల్ గ్లైకోల్, హైడ్రాక్సీ ప్రొలైన్లు అధికంగా ఉండే పిండి, బెల్లంతో తయారు చేసిన ద్రవాన్ని ఆహారంగా ఇస్తారు.ఈ కారణంగా ఈగల్లోనూ రాళ్లు ఏర్పడుతాయి. భూమి పైకి తిరిగి వచ్చిన తర్వాత వాటి రాళ్లను అధ్యయనం చేస్తారు. దీంతో ఆస్ట్రోనాట్స్ ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే అవకాశముంది. ఏడు రోజుల అంతరిక్ష ప్రయాణంలో ఈగల సంతానోత్పత్తికీ అవకాశం ఉండటంతో ఆ సంతానంపైనా అధ్యయనం చేయనున్నారు.ఇక ఈగల కోసం ప్రత్యేకంగా ఓ కిట్‌ను సైతం పరిశోధకులు రూపొందించారు. ఇందు కోసం దేశంలోని 75 వ్యవసాయ విశ్వవిద్యాలయాలను కిట్ రూపొందించమని కోరారు. వీటిలో కర్ణాటకలోని ధార్వాడ వ్యవసాయ విశ్వవిద్యాలయ కీటకశాస్త్ర విభాగం తయారు చేసిన డిజైన్ ఎంపికైంది. దీనికి సంబంధించిన హార్డ్‌వేర్ వ్యవస్థలను కేరళలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ తయారు చేసింది. ఫ్రూట్ ఫ్లై హ్యాబిటేట్‌గా దీనికి నామకరణం చేశారు. సుమారు రెండేళ్ల పాటు పరిశోధన చేసి ఈ కిట్‌ను రూపొందించారు

# రోహిత్ వేలంలోకి వస్తే.. దక్కించుకుంటామని గట్టిగా చెప్పలేను: సంజయ్ బంగర్

గత ఐపీఎల్ సీజన్ సమయంలో రోహిత్ శర్మను ముంబయి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించిన సంగతి తెలిసిందే. దీంతో అతడు వేరే ఫ్రాంచైజీకి వెళ్లిపోతాడనే కథనాలూ వచ్చాయి.

రైట్ టు మ్యాచ్ నిబంధన కింద రోహిత్‌ను చెన్నై సూపర్ కింగ్స్ తీసుకొని సారథ్య బాధ్యతలు అప్పగిస్తుందని సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అదేవిధంగా ముంబయి మళ్లీ రోహిత్‌ను కెప్టెన్ చేస్తుందనే ఊహాగానాలూ వచ్చాయి. తాజాగా ఇప్పుడు మరో వార్త హల్‌చల్ చేస్తోంది. రోహిత్ వచ్చే మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకుంటాడని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీనినే పంజాబ్ కింగ్స్ డైరెక్టర్ సంజయ్ బంగర్ ఎదుట ఓ పాడ్‌కాస్టర్ ఉంచాడు. పంజాబ్ దక్కించుకుంటుందా? అనే ప్రశ్నకు బంగర్ సమాధానం ఇచ్చాడు.

"రోహిత్ మెగా వేలంలోకి వస్తే రికార్డులు సృష్టిస్తాడు. అత్యధిక ధరను సొంతం చేసుకుంటాడు. అయితే, అతడిని పంజాబ్ దక్కించుకుంటుందా? లేదా? అనేది పర్సులో సొమ్మును బట్టే తెలుతుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి అతడిని సొంతం చేసుకోవడం మాకు చాలా కష్టమే" అని సంజయ్ బంగర్ వ్యాఖ్యానించాడు.



కోహ్లీ ఇంకొంతకాలం..

విరాట్ కోహ్లీ మరికొంతకాలం టెస్టు కెప్టెన్‌గా కొనసాగితే బాగుండేదని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. సారథ్య బాధ్యతలు వ్యక్తిత ప్రదర్శన మీద ప్రభావం చూపిస్తుందని అంగీకరిస్తానని.. కానీ, కోహ్లీ వద్ద ఆ సత్తా ఉందని పేర్కొన్నాడు. "భారత జట్టుకు కెప్టెన్సీ అంటే 24/7 జాబ్. మైదానంలో, ఆవల ఎన్నో బాధ్యతలు ఉంటాయి. సహచరుల వ్యక్తిగత ప్రదర్శనలు, సెలక్షన్, జట్టు విజయాలు గమనిస్తూ ఉండాలి. కోహ్లీ కెప్టెన్సీని వదిలేసి ఇప్పుడు తన గేమ్‌పై దృష్టిపెట్టాడు. అయితే, నేను వ్యక్తిగతంగా భావించే అంశం మరొకటి ఉంది. మరికొంతకాలం టెస్టు కెప్టెన్‌గానైనా కొనసాగితే బాగుండేది. 2014-19 మధ్య కోహ్లీ డబుల్ సెంచరీలు చేయడంలో ఇబ్బంది పడ్డాడు. ఆ సమయంలో నాతో చర్చించాడు. అప్పట్నుంచి అలవోకగా ద్విశతకాలు బాదేశాడు. ఒకే ఏడాదిలో నాలుగైదు కొట్టిన సందర్భాలూ ఉన్నాయి" అని బంగర్ వెల్లడించాడు.

# ఇదేమైనా స్కామా!? ఇండిగోపై క్రికెటర్ ఆర్. అశ్విన్ ఆగ్రహం



ఇండిగో విమానంలో ప్రయాణికులు రిజర్వ్ చేసుకున్న సీట్లను చివరి నిమిషంలో సంస్థ మార్చి మరో సీటు కేటాయించడంపై ఇటీవల క్రికెట్ కామెంటేటర్ హర్ష భోగ్లే ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇది మరువక ముందే తాజాగా క్రికెటర్ ఆర్. అశ్విన్ కూడా సంస్థపై అగ్గిమీద గుగ్గిలమయ్యాడు. రిజర్వ్ చేసుకున్న సీట్లను కాక ఇతర సీట్లను కేటాయించడం ఏమిటని ప్రశ్నించిన అతడు ఇదేమైనా స్కామా అని సోషల్ మీడియాలో సందేహం వ్యక్తం చేశాడు .

"తరచూ ఇలా జరుగుతోంది.. పెద్ద సమస్యగా మారింది. ఇటీవల థర్డ్ పార్టీ బుకింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇండిగో విమాన టిక్కెట్లు బుక్ చేసుకున్నాక దారుణ అనుభవం ఎదురైంది. ముందు డబ్బులు తీసుకుంటారు. ఆ తరువాత వాళ్లు తమకు ఇష్టం వచ్చినట్లు చేస్తారు. ఇదేమైనా స్కామా అనేది అర్థం కావట్లేదు. వీళ్లను ప్రశ్నించేది ఎవరు? చివరకు వీళ్లపై నమ్మకం పోతోంది. డబ్బులు చెల్లించినా కూడా మీరు బ్లాక్ చేసుకున్న సీట్లు ఇవ్వరు. మీ సమయాన్ని వృథా చేసుకోవద్దు" అని ఎక్స్ వేదికగా ఇండిగోపై అశ్విన్ గయ్యిమన్నాడు

అంతకుమునుపు హర్ష భోగ్లే కూడా ఇదే విషయంలో ఇండిగోపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించాడు. "నేను ప్రయాణిస్తున్న విమానంలో ఓ వృద్ధ జంట నాలుగో వరుసలోని సీట్లు బుక్ చేసుకున్నారు. చివరి వరుస వరకూ వెళ్లలేకే వారు ఈ సీట్లను ఎంచుకున్నారు. కానీ ఇండిగో కారణం చెప్పకుండానే వారిని 19వ సీటుకు మార్చేసింది. సీట్ల మధ్య ఉన్న చిన్న దారిలో నడుచుకుంటూ వెళ్లేందుకు ఆ పెద్దాయన కచ్చితంగా ఇబ్బంది పడతారు. కానీ వాళ్లను పట్టించుకునేది ఎవరు? ఇతర ప్రయాణికులు గొంతెత్తడం, అనైతిక విధానాలను ఎండగట్టడంతో విమానం సిబ్బంది వారికి పాత సీట్లను ఇచ్చేశారు. కానీ ఎవరూ ప్రశ్నించకుండా ఉండి ఉంటే ఆ వృద్ధ జంటను సిబ్బంది 19వ సీటు వరకూ నడిపించేవారే. ఈ ఎయిర్‌లైన్స్‌లో తరచూ ఇలాగే జరుగుతుంటుందని ఆ వృద్ధ మహిళ హీనస్వరంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దవాళ్లకు విమాన ప్రయాణాలు కష్టమంటూ వాపోయారు. ఇది నిజంగా విచారకరం. ఇలాంటి విషయాల్లో సరిగా వ్యవహరించేలా సిబ్బందికి సంస్థ తర్ఫీదునివ్వాలి. ప్రయాణికులతో మరింత సున్నితత్వంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలి" అని అన్నాడు. ఈ పోస్టుపై ఇండిగో కూడా స్పందించింది. విషయాన్ని తమ దృష్టికి తెచ్చినందుకు భోగ్లేకు ధన్యవాదాలు చెప్పింది. ఆ సందర్భంలో తమ సిబ్బంది వెంటనే కల్పించుకుని సమస్య పరిష్కరించారని పేర్కొంది. సదరు కస్టమర్లను కూడా ఈ విషయమై సంప్రదించినట్టు పేర్కొంది.

# ఆగ్రహం తెప్పించిన అంపైర్ నిర్ణయం.. బంతిలా హెల్మెట్‌ను బాదేసిన బ్రాత్‌వైట్

క్రికెట్‌లో అంపైరింగ్ నిర్ణయాలు ఒక్కోసారి ఆటగాళ్లకు ఆగ్రహం తెప్పిస్తుంటాయి. అయితే, ఆ కోపాన్ని మైదానంలో చూపించేవారు కొందరైతే.. ఆట పరికరాలపై తమ ప్రతాపం చూపించి విసిరి కొట్టేవారు మరికొందరు ఉంటారు. ఈ జాబితాలోకి వెస్టిండీస్ స్టార్ ఆటగాడు కార్లోస్ బ్రాత్‌వైట్ చేరాడు. తాజాగా ఓ దేశవాళీ లీగ్‌లో అతడి ఔట్‌పై నిర్ణయం అనుకూలంగా రాకపోయేసరికి ఆగ్రహానికి లోనయ్యాడు. దీంతో డగౌట్‌కు వస్తూ హెల్మెట్‌ను బయటకు కొట్టాడు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్‌గా మారిపోయింది.



మాక్స్ 60 కరీబియన్ 2024 లీగ్‌లో న్యూయార్క్ స్ట్రైకర్స్, గ్రాండ్ కేమన్ జాగ్వార్స్ మధ్య మ్యాచ్ జరిగింది. క్వాలిఫయర్స్ 1లో భాగంగా బ్రాత్‌వైట్ న్యూయార్క్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్ జోషువా లిటిల్ షార్ట్ పిచ్ బంతిని విసిరాడు. అయితే, బ్రాత్‌వైట్ దానిని ఆడటంలో విఫలం కావడం.. ఆ తర్వాత బంతి వికెట్ కీపర్ చేతుల్లో పడింది. ఫీల్డర్లు అప్పీలు చేయడంతో అంపైర్ ఔట్ ఇచ్చాడు. అదే ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. తన బ్యాట్ బంతికి కాకుండా.. భుజాలకు తాకిందని బ్రాత్‌వైట్ అసహనం వ్యక్తంచేశాడు. డగౌట్‌కు వెళ్తూ రోప్ వద్దకు ఒక్కసారిగా హెల్మెట్‌ను పైకి ఎగరేసి బంతిని కొట్టినట్లు బాదేశాడు. అది అల్లంత దూరాన పడిపోయింది. బ్రాత్‌వైట్ వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. అంపైర్ నిర్ణయం సరికాదని భావిస్తే.. తన అసంతృప్తిని ఇలా వ్యక్తంచేయడం సరైంది కాదంటూ వ్యాఖ్యలు వచ్చాయి. మరి దీనిపై క్రికెట్ కమిటీ ఏమైనా చర్యలు తీసుకుంటుందో, లేదో చూడాలి. ఈ మ్యాచ్‌లో జాగ్వార్స్‌ను న్యూయార్క్ స్ట్రైకర్స్ 8 పరుగుల తేడాతో ఓడించడం విశేషం. ఆదివారం కరీబియన్ టైగర్స్‌తో ఫైనల్‌లో న్యూయార్క్ తలపడనుంది.

# రోహిత్ వేలానికొస్తే రికార్డులు గల్లంతే.. ఫ్రాంచైజీల కన్ను అతడిమీదే..!

వచ్చే ఏడాది జరుగబోయే ఇండియన్ ప్రీమియర్ మెగా వేలం ఆసక్తికరంగా మారనుంది. ఇప్పటికే హెడ్‌కోచ్‌లను మార్చిన ఫ్రాంచైజీలు ఐపీఎల్ టైటిల్ కల తీర్చే కెప్టెన్ కోసం ఎన్ని కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి.

ఈసారి మెగా వేలంలో రికార్డు ధర పలికేవాళ్ల జాబితాలో ముంబై ఇండియన్స్ మాజీ సారథి రోహిత్ శర్మ పేరు వినిపిస్తోంది. తాజాగా పంజాబ్ కింగ్స్ క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్ సంజయ్ బంగర్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు.

'రోహిత్ శర్మ వేలానికి వస్తాడా? లేదా? అనే విషయంలో స్పష్టత కోసం వేము ఎదురుచూస్తున్నాం. రోహిత్‌ను ముంబై అట్టిపెట్టుకుంటుందా? లేదా? అనేది తెలియాలి. నేను ఒకప్పుడు రోహిత్‌తో దక్కన్ చార్జర్స్(%ణవవఎఝఅ జష్ట్రుతీస్త్రవతీం%)కు ఆడాను. ఇప్పుడు అతడు ముంబై ఆటగాడు. అతడు గనుక ఆక్షన్‌లో ఉంటే ఫ్రాంచైజీలు పోటీ పడుతాయి. హిట్‌మ్యాన్ అందరికంటే అత్యధిక ధర పలికే ఆవకాశం ఉంది. అప్పుడు మా పర్స్‌లో ఎంత డబ్బు ఉంటుందో చూసుకొని ఆలోచిస్తాం' అని బంగర్ తెలిపాడు.



ముంబైని ఐదు సార్లు విజేతగా నిలిపిన రోహిత్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ లు కూడా కాచుకొని ఉన్నాయి. హిట్‌మ్యాన్‌ను దక్కించుకునేందుకు రూ.50 కోట్లు అయినా వెచ్చించేందుకు ఈ రెండు ఫ్రాంచైజీలు రెడీగా ఉన్నాయని సమాచారం.

రెవ్ స్పోర్ట్స్‌కు చెందిన రోహిత్ జుగ్లన్ విశ్లేషణ ప్రకారం.. మెగా వేలానికి ముందే రోహిత్ శర్మను కొనేందుకు పలు జట్లు ఆసక్తి చూపిస్తున్నాయి. అయితే.. ఢిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం ఏకంగా రూ.50 కోట్లు దాచి పెట్టుకుంది. రిషభ్ పంత్ ను వదిలేసే ఆలోచనలో ఉన్న ఢిల్లీ రోహిత్‌ను ఎలాగైనా తమ కెప్టెన్‌గా నియమించుకోవాలని భావిస్తోంది. మరోవైపు కేఎల్ రాహుల్‌పై నమ్మకం కోల్పోయిన లక్నో సూపర్ జెయింట్స్ సైతం రోహిత్ శర్మపై గురి పెట్టింది. రోహిత్ ఓకే చెప్పడమే ఆలస్యం రూ.50 కోట్లు చెల్లించేందుకు రెడీగా ఉన్నాయి ఈ రెండు ఫ్రాంచైజీలు. 17వ సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడిని హిట్‌మ్యాన్ ఫ్రాంచైజీ మారనున్నాడనే వార్తలు వైరల్ అవుతున్నాయి. టీమిండియా 13 ఏండ్ల పొట్టి ప్రపంచ కప్ కలను నిజం చేసిన అతడిని ఢిల్లీ, లక్నోలలో ఏ జట్టు సొంతం చేసుకుంటుందో చూడాలి.

# వచ్చే ఐపీఎల్లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడనున్న రోహిత్ శర్మ?

మరికొన్ని రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలం జరగనుంది. ఈసారి IPL 2025 కోసం మెగా వేలం నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వెటరన్ ప్లేయర్‌లు, కోచ్‌ల కోసం ఆయా ఫ్రాంచైజీలు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాయి.

అయితే జట్లలోకి ఎవరిని తీసుకోవాలి, ఎవరిని వదులుకోవాలనే చర్చ ఇప్పటికే మొదలైంది. ఈ క్రమంలోనే పంజాబ్ కింగ్స్ జట్టు నుంచి కీలక సమాచారం బయటకొచ్చింది. టీమ్ ఇండియాకు టీ20 టైటిల్‌ను అందించిన కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఆడే అవకాశం ఉందని తెలుస్తోంది.



కొత్త కెప్టెన్ కోసం

ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ కొత్త కెప్టెన్ కోసం వెతుకుతోంది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మను చేర్చుకునేందుకు జట్టు శాయశక్తులా ప్రయత్నిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పంజాబ్ కింగ్స్‌కు గత ఎడిషన్‌లో శిఖర్ ధావన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే శిఖర్ ధావన్ ఇటీవల క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఇప్పుడు ఆయన ఐపీఎల్ ఆడతాడా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఇదిలా ఉంటే రోహిత్ శర్మ పంజాబ్‌లో చేరితే జట్టుకు కెప్టెన్‌గా మారవచ్చని అంటున్నారు.

పంజాబ్ కింగ్స్‌లో చేరతాడా?

ప్రస్తుతం టీమ్ ఇండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్ పంజాబ్ కింగ్స్ క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్‌గా ఉన్నారు. ఈ క్రమంలో రోహిత్ శర్మకు సంబంధించి వేలంలో కనిపిస్తే ఆయనకు భారీ ధర పలికే అవకాశం ఉంటుందన్నారు. అయితే ఆయనను కొనాలా వద్దా అనేది మన దగ్గర ఎంత డబ్బు ఉందో దానిపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అన్ని ఫ్రాంచైజీలు రోహిత్ శర్మపై తమ దృష్టిని కలిగి ఉన్నాయని చెప్పారు. అంతేకాదు రోహిత్ శర్మ పేరుపై పెద్ద బిడ్లు కూడా ఉంటాయని ఆయన భావిస్తున్నారు.

రోహిత్ శర్మ

2011లో రోహిత్ శర్మను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకుంది. ఆ తర్వాత రోహిత్ ముంబయిని 4 సార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా చేశాడు. అయితే గత ఐపీఎల్ ఎడిషన్‌లో రోహిత్ శర్మ నుంచి కెప్టెన్సీని తీసుకుని హార్దిక్ పాండ్యాకు ఇచ్చారు. అప్పటి నుంచి రోహిత్ శర్మ అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ముంబయి జట్టు తదుపరి సీజన్‌లో రోహిత్‌ను విడుదల చేయవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో టీ20 ప్రపంచకప్ 2024లో టీమ్ ఇండియా టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత రోహిత్ శర్మ గురించి రోజుకో కొత్త సమాచారం వెలుగులోకి వస్తుంది.

# రెండు రోజులకే గుడ్ న్యూస్.. ఆ లీగ్‌లో దంచనున్న ధావన్




అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధావన్ రెండు రోజులకే అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పాడు. ఇకపై లెజెండ్స్ లీగ్ క్రికెట్‌లో దంచికొట్టేందుకు సిద్ధమవుతున్నానని తెలిపాడు.


ఇంటర్నేషనల్, దేశవాలీ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన గబ్బర్ లెజెండ్స్ లీగ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. సోమవారం ధావన్ ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించాడు. 'రిటైర్మెంట్ తర్వాత లెజెండ్స్ లీగ్ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలెట్టడం చాలా గొప్ప నిర్ణయం అనిపిస్తోంది. ఆటకు తగ్గట్టుకు నా శరీరం కండిషన్‌లోనే ఉంది. నా నిర్ణయం పట్ల సంతోషంగా ఉన్నాను. క్రికెట్ అనేది నాలో అంతర్భాగం. ఆ ఆట నా నుంచి ఎప్పుడూ దూరం వెళ్లదు. నాతో ఒకప్పుడు క్రికెట్ ఆడిన స్నేహితులతో కలిసి మళ్లీ పరుగుల వరద పారించేందుకు ఉత్సాహంగా ఉన్నాను. అభిమానులను ఉల్లాసపరచడమే కాకుండా కొత్త జ్ఞాపకాలను పోగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నా' అని ధావన్ తెలిపాడు.

రోహిత్ శర్మకు జోడీగా రోహిత్ శర్మకు జోడీగా ధావన్ ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. 2012 నుంచి 2021 మధ్య 115 ఇన్నింగ్స్‌లో 5,148 పరుగులు జోడించాడు. అయితే.. శుభ్‌మన్ గిల్ దూసుకు రావడంతో అతడి స్థానానికి ఎసరొచ్చింది. స్వదేశంలో శ్రీలకం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లలో గిల్, రోహిత్ ద్వయం బాగా హిట్ అయింది. దాంతో, ఇక ధావన్ అవసరం లేకపోయింది. ఓపెనర్‌గా రోహిత్‌తో పాటు గిల్, ఇషాన్ కిషన్, యశస్వీ జైస్వాల్ రూపంలో చాలా ఆప్షన్లు ఉన్నాయి. దాంతో, ప్రపంచ కప్ జట్టులోనూ ధావన్ ఉండే అవకాశం లేదు. అయితే.. ఈ లెఫ్ట్ హ్యాండర్ మాత్రం ఏదో ఒకరోజు చాన్స్ రాకపోతుందా? అనే నమ్మకం వ్యక్తం చేసేవాడు. మైదానంలో తన సూపర్ ఆటతో అదరగొట్టిన ధావన్ వైవాహిక జీవితంలో మాత్రం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు.

అతడు అయేషా ముఖర్జీని 2012 అక్టోబర్‌లో పెండ్లి చేసుకున్నాడు. అప్పటికే ఆమెకు మొదటి భర్తతో ఇద్దరు పిల్లలు ఉన్నారు. 9 ఏండ్ల తర్వాత దాంపత్య జీవితం తర్వాత ఇద్దరూ ఓ నిర్ణయానికి వచ్చారు. 2021లో అయేషా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ధావన్‌తో విడాకుల విషయాన్ని వెల్లడించింది. ఈమధ్యే ఫ్యామిలీ కోర్టు ఇద్దరికీ విడాకులు మంజూరు చేసింది. ప్రస్తుతం అయేషా ఆస్ట్రేలియాలో ఉంటోంది. జొరావర్ కూడా ఆమెతో పాటు అక్కడే ఉంటున్నాడు.

# బ్యాడ్మింటన్ స్టార్‌కు అనారోగ్యం.. ఆటకు బ్రేక్

భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ అనుకోకుండా ఆటకు బ్రేక్ ఇచ్చాడు. అనారోగ్యం కారణంగా ఈ యంగ్‌స్టర్ పలు టోర్నీలకు దూరం కానున్నాడు.



కొన్ని రోజులుగా చికెన్‌గున్యాతో బాధ పడుతున్న ప్రణయ్ విశ్రాంతి తీసుకోనున్నాడు. ఈ విషయాన్ని అతడు సోమవారం 'ఎక్స్' వేదికగా అందరితో పంచుకున్నాడు. అందులో ప్రణయ్ హాస్పిటల్ బెడ్ మీద ఉన్నాడు. రెండు కాళ్లకు పట్టీలతో ఉన్న అతడు నవ్వుతూ కనిపించాడు.

ఇంతకూ పోస్ట్‌లో ఏం రాశాడంటే..? చికెన్‌గున్యా నా శరీరంపై ప్రభావం చూపింది. ఒళ్లంతా నొప్పుల కారణంగా నేను అత్యుత్తమంగా బ్యాడ్మింటన్ ఆడలేపోతున్నా. అందుకని నా వైద్య బృందంతో చర్చించాక విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం ఈ వైరల్ ఫీవర్ నుంచి కోలుకోవడంపై దృష్టి పెట్టిన నేను త్వరలో జరుగబోయే కొన్ని టోర్నీలకు దూరం అవుతున్నా.

ఈ కష్ట సమయంలో నన్ను అర్థం చేసుకొని, నాకు మద్దతుగా నిలిచిన మీ అందరికీ ధన్యవాదాలు. బలంగా తిరిగొస్తాను' అని ప్రణయ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో ప్రణయ్ భారత్‌కే చెందిన లక్ష్యసేన్ చేతిలో ఓడిన విషయం తెలిసిందే.

# బీసీసీఐకి కొత్త కార్యదర్శి.. జై షా వారసుడు అతడేనా?..

భారత క్రికెట్ నియంత్రణ మండలి సెక్రటరీ జై షా ఐసీసీ అధ్యక్ష ఎన్నికలపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఐసీసీ కొత్త బాస్‌గా షా ఎన్నిక ఏకగ్రీమవ్వడం ఖాయమని సమాచారం. ఈ నేపథ్యంలో జై షా వారసుడు ఎవరు? అనే చర్చ మొదలైంది. అయితే..ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ సెక్రటరీ రేసులో అందరికంటే ముందున్నాడని టాక్. మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కుమారుడైన రోహన్ బీసీసీఐ తదుపరి సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడం లాంఛనమే అని వార్తలు వినిపిసిస్తున్నాయి. 2021లో డీసీఏకు జరిగిన ఎన్నికల్లో రోహన్ 1,658ఓట్లుసాధించిసీనియర్‌న్యాయవాదివికాస్‌సింగ్ పై గెలుపొందాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**